ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

సోమవారం 07, నవంబర్ 2022 | 16 పేజీలు



# శ్రీరక్ష.. శ్రీరామ రక్ష

- పేదల డాక్టర్‌గా జీవీ సేవలు ప్రశంసనీయం
- శ్రీరక్ష హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి పువ్వాడ

వైద్యవిభాగం ఖమ్మం, నవంబర్ 6 ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలో వైద్య రంగంలో



2లో...

# కొడవళ్లు

## పదునెక్కిన..

### అధికారపార్టీకి కంచెలా కమ్యునిస్టులు

- మునుగోడులో ఆక్సిజన్‌లా మారిన వామపక్షాలు
- ఫైనల్స్‌లోనూ కీలకం కాబోతున్న కామ్రేళ్లు
- కమలం సాక్షిగా ఇది మరో సువర్ణావకాశం
- ఉమ్మడి ఖమ్మంలో ఎర్రపార్టీలకిది మరో అధ్యాయం
- ఇక టీఆర్ఎస్ వంతు కాబోతున్న త్యాగాలు
- నాలుగు స్థానాలపై ఉభయ కమ్యునిస్టుల ఆశలు




ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ముద్దొచ్చినప్పుడే చంకెక్కినట్టుగా అదును చూసుకొని కామ్రేళ్ళు కొడవళ్ళకు పదును పెట్టారు. మునుగోడు ఎన్నికలలో చిగురించిన స్నేహం సత్ఫలితాలను ఇవ్వడంతో ఫైనల్స్ నాటికి అధికార టీఆర్ఎస్‌కు వామపక్షాల సహకారం అనివార్యం కాబోతోంది. మునుగోడు ఎన్నికలు ముచ్చెమటలు పట్టించే వేళ అధికార టీఆర్ఎస్‌కు ఆక్సిజన్ అందించిన ఉభయ కమ్యూనిస్టులు వెక్కిరించిన నోటనే ప్రశంసలు అందుకుంటున్నారు. కారు పార్టీకి కంచెలా నిలిచి కాపాడారన్న కీర్తిని సైతం మూటగట్టుకున్నారు. ఫైనల్ ఎన్నికల నాటికి ఈ బంధం మరింత బలపడబోతుండటం కామ్రేళ్ళకు సువర్ణావకాశంగా మరబోతోంది. పడిలేచిన కెరటాల్లా వామపక్షాలకు మరో నూతన అధ్యాయాన్ని లిఖించడానికి సిద్ధమవుతుండగా అధికార టీఆర్ఎస్ తొలిసారి త్యాగాలకు సిద్ధం కావాల్సి రావడం అనివార్యంగా మారింది.

2 లో..

# పరిశ్రమల్లో జల వినియోగానికి కొరవడి నిబంధనలు



- ఆ యూనిట్‌కి అనుమతులున్నాయా
- నిత్యం లక్షల లీటర్లు డ్రా చేస్తున్నారంటూ ఆరోపణలు
- మాకిప్పుడు అంత నీరు అవసరం లేదంటున్న సిబ్బంది
- భవిష్యత్ ఎద్దడిపై పేట వాసుల ఆందోళన

అశ్వారావుపేట-ప్రభాతవార్త : ఓ భారీ పరిశ్రమ యాజమాన్యం, తన అవసరాలకు గానూ.., చాలా ఏళ్ళుగా భూగర్భ జలనిధులను తోడేస్తున్నదంటూ..,స్థానిక ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మరి వారికి ఏవిధమైన అనుమతులున్నాయో తెలియదు. తెలిసే అవకాశం కూడా ఉండదు. చుట్టూ ఎత్తయిన రాజ ప్రాకారం. కట్టుదిట్టమైన భద్రత. చీమ కూడా లోపలికి తొంగిచూడటం కష్టం. అన్నిరకాలుగా బలవంతులైన పారిశ్రామిక వేత్తలు. లోపల ఏం జరిగినా అది బాహ్య ప్రపంచానికి చేరదు. అంచేత ఏది నిబంధన ప్రకారం సాగుతున్నదో, ఏది అక్రమమో చెప్పడం కష్టమయినా కూడా..,తెలంగాణా సర్కార్‌వద్ద ఈ తరహా నీటి వినియోగానికి సంబంధించిన సమగ్ర వివరాలు పబ్లిక్‌డొమైన్‌లో అందుబాటులో ఉన్నాయి కాబట్టి, కొంత విశ్లేషణ చేసే సావకాశం దొరికింది. దీని ప్రకారం చూస్తే ఆ పరిశ్రమ నిర్వహణకు వినియోగించే నీటి వనరుల అనుమతులు దాదాపు లేవనే అనుకోవాల్సి వస్తుంది. అదేమిటో ఒక్కసారి గమనిద్దాం.

2వ పేజీలో...

మునుగోడులో గెలుపుతో అంబరాన్నంటిన

# టీఆర్ఎస్ సంబరాలు





వివరాలు లోపలి పేజీల్లో...

## అధికారుల ఆదేశాలు..

# బేఖాతర్

- రవాణా పర్మిట్ లేకుండానే యథేచ్ఛగా గ్రావెల్ తరలింపు
- ప్రశ్నించిన వారిపై పర్మిషన్‌లు ఉన్నాయని దబాయింపు

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:
ఖమ్మం-సూర్యాపేట నేషనల్ హైవేకి ఎలాంటి పర్మిషనూ లేకుండా యథేచ్ఛగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. డిఆర్ఎన్ కంపెనీకి చెందిన లారీలు పదుల సంఖ్యలో వందల ట్రిప్పులు విచ్చలవిడిగా గ్రావెల్ తరలిస్తున్నాయి. మండలంలోని ఆరెకోడు రెవెన్యూ పరిధిలో సర్వే నెం.393/పిలో



2వ పేజీలో...

# పదునెక్కిన కొడవళ్ళు

(మొదటి పేజీ తరువాయి..)

మునుగోడు ఉప ఎన్నిక ప్రభావం తెలంగాణ వ్యాప్తంగా ఎలా ఉన్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాపై తీవ్ర ప్రభావాన్నే చూపబోతుంది. మునుగోడులో టీఆర్ఎస్ విజయానికి ప్రధాన కారకులుగా కామ్రేడ్స్ నిలవడంతో వీరితో కరచాలనం కారుపార్టీకి రానున్న రోజుల్లోనూ అనివార్యంగా మారింది. ఇదే అదునుగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునే విధంగా వామపక్షాల వ్యూహం ఉండటం ఆయా పార్టీలకు ఇది మరో నూతన అధ్యాయంగా చెప్పవచ్చు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ప్రాబల్యం అధికంగా గల మునుగోడులో ఊహించని విధంగా బీజేపీ ప్రధాన ప్రత్యర్థిగా నిలిచి టీఆర్ఎస్‌కు ముచ్చెమటలు పట్టించిన విషయం విధితమే. ఇదే పరిస్థితి రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లాలో ఏర్పడినా ఆశ్చర్య పోవాల్సింది ఏమీ లేదనట్టుగా మునుగోడు వేదికగా బీజేపీ గట్టి సంకేతాలనే ఇచ్చినట్టయింది.

ఈ నేపథ్యంలో మునుగోడులో అధికార టీఆర్ఎస్‌కు కంచెలా నిలిచి కాపాడుకున్న కమ్యూనిస్టుల పాత్రను ఆ పార్టీ అధిష్టానం ఇప్పటికే గుర్తించింది. ఉభయ కమ్యూనిస్టులను గతంలో తోక పార్టీలుగా తేలిగ్గా కొట్టేసిన కేసీఆర్ నోటనే కృతజ్ఞతలు చెప్పించుకోవడం కలిసొచ్చే అంశం కాగా కామ్రేళ్ళ కరచాలనం టీఆర్ఎస్‌కు ఇప్పుడు అవసరంగా మారబోతోంది. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనూ ఒంటరిగా పోటీ చేసి విజయం సాధించే అవకాశాలు ప్రస్తుతం కమ్యూనిస్టులకు లేనప్పటికీ ప్రధాన పార్టీల గెలుపు ఓటముల్లో వామపక్షాల పాత్రను అన్ని పార్టీలు ఇప్పటికే గుర్తించాయి. తెలంగాణ రాష్ట్రంలో నానాటికీ బీజేపీ బలపడుతుండగా వరుస ఉప ఎన్నికల్లోనూ బీజేపీ సత్తా చాటుతున్న విషయం విధితమే..మునుగోడు ఫలితాలు సైతం టీఆర్ఎస్ ఓటమినే సూచిస్తుండగా వామపక్షాల ఓటింగ్ ఆ పార్టీకి ఆక్సిజన్‌గా మారిన విషయాన్ని అందరూ అంగీకరిస్తున్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి ఉండబోతుండటంతో టీఆర్ఎస్‌కు కామ్రేళ్ళతో కలిసి నడవడం అనివార్యంగా మారింది.

అదే జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఎలా ఉన్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాపై తీవ్ర ప్రభావమే చూపనుంది. టీఆర్ఎస్, వామపక్షాల పొత్తు ఇరు పక్షాలకు క్షేమకరమే కానుండగా ఖమ మ్మం జిల్లా విషయానికి వచ్చే సరికి టీఆర్ఎస్ త్యాగాలకు సిద్ధ పడాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం స్థానికంగా తమ పార్టీలకు బలమైన పునాదులు వేసుకోవడానికి ఇరువురు నేతలూ ఈ పొత్తులను అనుకూలంగా మలుచుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే పాలేరు నుండి తమ్మినేని వీరభద్రం పోటీ చేయబోతున్నట్లు ప్రచారం జరుగుతుండగా, కొత్తగూడెం నుండి కూనంనేని సాంబశివరావు పోటీ చేయడం కూడా అనివార్యంగా కనిపిసో_ంది. ఈ రెండు జనరల్ స్థానాలు కావడం, ఈ రెండు స్థానాలనే వామపక్షాలు కోరనుండటంతో టీఆర్ఎస్ త్యాగాలకు సిద్దమయ్యే అవకాశాలే మెండుగా కనిపిస్తున్నాయి. అయితే రిజర్వ్ స్థానాల్లో భద్రాచలం స్థానాన్ని సిపీఎం, వైరా స్థానాన్ని సీపీఐ పార్టీలు కోరే అవకాశాలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. పొత్తుల్లో భాగంగా తమకు కేటాయించే స్థానాల్లో అధిక శాతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కమ్యూనిస్టులు కోరబోతుండగా రాజకీయ అవసరాల రీత్యా టీఆర్ఎస్ అధిష్టానం అంగీకరించే అవకాశాలే మెండుగా కనిపిస్తున్నాయి. మునుగోడు ఎన్నికల మొదలుకుని ఇప్పటికీ ఇరుపార్టీలు కొడవళ్ళకు పదును పెడుతుండగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సువర్ణావకాశంగా మారాయి. దీంతో జిల్లాలోఉభయ కమ్యూనిస్టు పార్టీలు పూర్వ వైభవం దిశగా ఎన్నికల పొత్తులే అస్త్రంగా మరో నూతన అధ్యాయాన్ని ప్రారంభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# పరిశ్రమల్లో జల వినియోగానికి కఠిన నిబంధనలు

(మొదటి పేజీ తరువాయి..)

**పారిశ్రామిక నీటి వినియోగానికి నిబంధనలు ఇలా ఉన్నాయి :**

తాగునీటి అవసరాలకు తప్ప, తత్తిమా ఏదేని భారీ పరిశ్రమల నిర్వహణకోసం వినియోగించే భూగర్భజలవనరుల విషయంలో ప్రభుత్వాలు చాలా కఠినతర నిబంధనలు విధించాయి. ఎవరికి వారు వారి ఇష్టంవచ్చినట్లు జలసిరులను దోచేసుకుంటే..,భవిష్యత్ ఎద్దడి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, సుప్రీంకోర్టు గతంలోనే మార్గదర్శకాలు జారీ చేసింది. దరిమిలా సబ్‌సెక్షన్(3)ఆఫ్ 3 (1997జనవరిలో), అలానే ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్‌ఏక్ట్ 1986 ప్రకారం సెంట్రల్‌గ్రౌండ్‌వాటర్ అథారిటీ (సిపిడబ్ల్యుఎ) ని ఏర్పాటుచేశారు. పరిశ్రమలు, భారీ మౌలికసదుపాయాల కల్పనలు, మైనింగ్, ఈ మూడు ప్రధాన రంగాల్లో నీటి వినియోగంపై అనేక ఆంక్షలు విధించి, దీనిపై సిసిడబ్ల్యుఎ వారిని పర్యవేక్షించమని చెప్పారు. ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తుంది. అయితే..,2019 సంవత్సరంలో రాష్ట్రాల పరిధిలో కూడా స్టేట్‌గ్రౌండ్‌వాటర్ అథారిటీ (ఎస్‌జిడబ్ల్యుఎ) ని ప్రారంభించడం జరిగింది. ఈ సంస్థలన్నీ కలిసి భూగర్భజల నిధుల అక్రమ వాడకాన్ని అరికట్టేందుకు "నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) వారి అజమాయిషీలో" అనేక రూల్స్ ఫ్రేమ్ చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇండస్ట్రీస్ సెక్టార్లలో ఎన్నింటికి నీటి వినియోగపు అనుమతులు తీసుకున్నారో లెక్క తేల్చేందుకు ఎన్‌జిటి వారు ఒక విధానాన్ని రూపొందించారు. గ్రౌండ్‌వాటర్ అనుమతుల ఆడిటింగ్స్ చేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ మన తెలంగాణా రాష్ట్రంలో ( అండర్‌వాటర్ ఎక్ట్-2002 ద్వారా), 2016-2018 సంవత్సరాల మధ్య కాలంలో అమలు చేశారు. అసలు ఈ కొత్త రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమల వారు భూగర్భజలవనరుల వినియోగానికి ప్రభుత్వం నుంచి అనుమతులు పొందారో పక్కా వివరాలు వెల్లడించారు. దీని ప్రకారం చూస్తే ఒక్క నిజామాబాద్ జిల్లాలో మాత్రమే ఈ పీరియడ్‌లో 12 పరిశ్రమలవారు వాటర్ కన్‌జెంప్షన్ కోసం దరఖాస్తులు పెడితే.., అన్నింటినీ తిరస్కరించారు. దేనికీ అనుమతి లేదు. అయినా ఆయా యాజమాన్యాలు భూగర్భజలవనరులను పెద్దఎత్తున తోడేస్తూ, వారి అవసరాలు తీర్చుకుంటున్న విషయాన్ని ఆ అడిట్ విభాగం వారు గుర్తించి, దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా, ఇంతవరకూ దీనిపై ఏవిధమైన చర్యలు లేవని పబ్లిక్‌డొమైన్ డాక్యుమెంట్‌లోనే చాలా స్పష్టంగా చెప్పడం విశేషం. అదేవిధంగా ఇదే జిల్లాలో పెద్దఎత్తున ప్యాకేజ్డ్‌డ్రింకింగ్ వాటర్ యూనిట్లు అక్రమంగా నడుస్తున్నట్లుగా కూడా రిపోర్ట్‌చేసినా దేనిమీదా చర్యలు లేవని వివరించారు. ఇక్కడ మనం ఆలోచించాల్సింది ఏమంటే..,ఒక్క నిజామాబాద్ జిల్లాలో మాత్రమే కనీసం దరఖాస్తులైనా పెట్టారు. సరే వాటిని ఆమోదించారా తిరస్కరించారా, తిరస్కరించినా విచ్చలవిడిగా నీటి వినియోగం సాగుతున్నదా అనేది వేరే విషయం. రాష్ట్రంలోని మరే జిల్లాలో కూడా దరఖాస్తులు కూడా పెట్టలేదన్నమాట. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే..,అశ్వారావుపేట "యూనిట్" గురించి నిజాలు వెల్లడించడానికి. ఆడిట్ నివేదిక ప్రకారం, కనీసం వీరు దరఖాస్తే పెట్టనప్పుడు, ఇంక జలసిరుల వాడకానికి పర్మిషన్ బహుశా లేనట్లే. అయినా రోజూ లక్షల లీటర్ల నీటిని తోడేస్తున్నట్లేకదా. దేశమంతా ఒక రూలయితే, మా పేట పెద్దలకు ఇలా మరో రూలా ? ఒకవేళ ఏ అనుమతి లేకుండా ఇది నిజంగా అక్రమమే అయితే కనుక, రాజప్రాసాదాలను దాటుకుంటూ వెళ్ళి ఈ దోపిడీని ప్రభుత్వం ఆపాలి. నిజంగా అన్ని అనుమతులూ ఉంటే వేరేసంగతి. ఇది సక్రమమే అన్న విషయాలను కూడా ప్రజలకు తెలియపరచాల్సిన అవసరమూ ఉన్నది. ఇంతకీ కొసమెరుపేమంటే..,ఈ విషయంమీద ప్రభాతవార్త దానికి సంబంధించిన ఓ కీలక ఉద్యోగి వద్ద ప్రస్తావిస్తే, ఆయన చెబుతున్నది ఆసక్తికరంగా ఉన్నది. తాము ఐదంగుళాల నీటిని ఇదివరకు డ్రా చేసేవాళ్లమని, ఈమధ్య రీసైక్లింగ్ వాటర్‌తోనే సరిపోతున్నదని, అందువల్ల భూమినుంచి చాలా పరిమితంగా నీటిని తీసుకుంటున్నామని చెప్పారు. ఈ స్టేట్‌మెంట్‌ని బట్టి విశ్లేషిస్తే ప్రధానంగా మూడు అంశాలు ధృవపడుతున్నాయి. 1.గతంలో పెద్దఎత్తున గ్రైండ్‌వాటర్ వినియోగం జరిగిందని, 2.ఇప్పుడుకూడా అంతకాకున్నా ఎంతో కొంత తీసుకుంటున్నామని, 3.అనుమతులనేవేవీ లేవని..,ఇదీ ఆ ఉద్యోగి చెప్పిన నగ్నసత్యాలన్నమాట.



# అధికారుల ఆదేశాలు భేఖాతర్

(మొదటి పేజీ తరువాయి..)

సుమారు రెండు హెక్టార్ల ప్రభుత్వ భూమిలో మైనింగ్ అనుమతులు తీసుకున్నారు. కాని అక్కడి నుంచి మట్టిని సూర్యాపేట రోడ్డుకు తరలించడానికి లారీలకు ఎలాంటి ఆన్‌లైన్ అనుమతులు తీసుకోకుండానే అక్రమంగా తరలిస్తున్నారు. కొత్తగా వేసిన ఆర్అండ్‌బి రహదారి ఈ తోలకాల కారణంగా గుంతలమయం అయింది.మరి కొద్దిరోజులు ఇదే విధంగా లారీలు తిరిగితే ఆ రహదారి ఎందుకు పనికిరాకుండా పోతుందని చింతపల్లి గ్రామస్తులు వాపోతున్నారు. ఎంతో కాలం ఎదురుచూస్తే రహదారి మంజూరు అయిందని ఆ రోడ్డును డిఆర్ఎన్ కంపెనీ పుణ్యాన శిథిలమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన అధికారులు ఇప్పటికే గుత్తాదారులకు చెందిన సూపర్‌వైజర్లు పర్మిట్ లేకుండా ఎలాంటి తోలకాలు జరపవద్దని, అలా జరిగితో లారీలు సీజ్ చేస్తామని హెచ్చరించిన గుత్తేదారు అధికారుల ఆదేశాలను భేఖాతారు చేస్తున్నారు.వీరికి ఎలాంటి అనుమతులు లేకపోవడం వల్లనే చింతపల్లి గ్రామస్తులకు కొంత డబ్బును ముట్టజెప్పారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అన్ని అనుమతులు ఉంటే ఎందుకు డబ్బులు ఇస్తారనేది పలువురు గ్రామస్తులకు ప్రశ్నగా మిగిలింది.ఇప్పటికైనా అధికారులు సీరియస్‌గా తీసుకొని అక్రమ తోలకాలకు అడ్డుకట్ట వేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# శ్రీరక్ష.. శ్రీరామ రక్ష

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజాభిమానాన్ని చూరగొంటూ ఆధునిక వసతులతో కూడిన వైద్యాన్ని శ్రీరక్ష హాస్పిటల్ అందిస్తుడడం పట్ల మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఆదివారం ఖమ్మంలోని పూర్వపు నెహ్రూనగర్ భవాని మెస్ దగ్గర అధునాతన వసతులు, అత్యాధునిక పరికరాలతో నిర్మించిన శ్రీరక్ష ఎమర్జెన్సీ మల్టీ స్పెషాలిటీ డయాలసిస్ యూరాలజీ హాస్పటల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరక్ష హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు దశాబ్దాలుగా ఉత్తమమైన వైద్య సేవలందిస్తూ పేరు ప్రతిష్టలు సంపాదించారన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు క్రిటికల్ కేర్‌లో మానవతా దృక్పథంతో తక్కువ ఖర్చుతో అత్యధిక క్రిటికల్‌కేర్ సేవలతో ప్రాణదాతగా జీవీ ఉన్నారన్నారు. అనంతరం హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జంట నగరాలకు దీటుగా తమ హాస్పటల్‌లో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్‌కేర్, అధునాత వైద్య రంగంలో సిఆర్ఆర్ఐ డయాలసిస్ వంటి వైద్యం హైదరాబాద్ వెళ్లకుండా శ్రీరక్షలోనే చికిత్స పొందవచ్చన్నారు. అడ్వాన్స్ లేజర్ పరికరాలతో పాటు సర్జరీలు కూడా చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ,43వ డివిజన్ కార్పొరేటర్ బేతమళ్ళ జార్జి క్లైమెంట్,సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్,డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య,ఐఎంఏ జిల్లా అధ్యక్షులు భాగం కిషన్‌రావు,కార్యదర్శి తేజావత్ సురేష్,డిఎంహెచ్ఓ డాక్టర్ బి.మాలతి,సమాచార శాఖ రాష్ట్ర డైరెక్టర్ బలభద్ర రాజమౌళి,ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు,నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు,నగర ప్రముఖ డాక్టర్లు సురేష్,యలమంచిలి రవీంద్ర నాథ్,బోడేపూడి అజయ్‌కుమార్, సతీష్‌కుమార్,శీలం పాపారావు,టిటిజివో రాష్ట్ర నాయకులు ఏలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక శక్తులు ఏకం కావాలి

**- ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 06, ప్రభాతవార్త:*

దేశంలోనే వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులందరిని ఐక్యం చేయడం కోసమే దేశవ్యాప్తంగా ఉన్న అణగారిన వర్గాల చేతుల్లోకి రావడం కోసం ఎంసిపిఐ తన శక్తి మేరకు కృషి చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఈ నెల 12 నుండి 15 వరకు బీహార్ రాష్ట్రంలోనే ముజాఫర్పూర్ పట్టణంలో జరిగే ఎంసిపిఐయు పార్టీ 5వ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో ఉద్యమాలకు నాయకత్వం వహించే విధంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల ఉపేందర్, శివనాధుల శ్రీనివాస్, జాటోత్ నాయక్, బందేల వీరస్వామి, వేల్పుల వెంకన్న, ధరావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన యువకుడు

## - ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు మౌన పోరాటం

*జూలూరుపాడు, ప్రభాతవార్త:*

తనను ప్రేమిస్తున్నానని చెప్పి నమ్మించి చట్టాపట్టాలేసుకొని తిరిగి.. తీరా పెళ్లి విషయానికి వచ్చే సరికి నిరాకరించి తనకు అసలు ఎలాంటి సంబంధం లేదంటూ తిరుగుతున్న యువకుడి ఇంటి ముందు బాధితురాలు మౌన పోరాటానికి దిగిన సంఘటన మండలంలోని మాచినేనిపేట తండా పంచాయతీ పెద్దతండాలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. పెద్దతండా గ్రామానికి చెందిన లకావత్ నందిని అదే గ్రామానికి చెందిన జాటోత్ భద్రంకు ఆరు సంవత్సరాల క్రితం పాఠశాలలో 9వ తరగతి చదివే సమయంలో



పరిచయం ఏర్పడింది. వీరి పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఆరేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. భద్రం పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. దీంతో ఏడాది నుంచి పెళ్లి చేసుకోవాలని నందిని ప్రియుడు భద్రంను అడుగుతుంది. అయినా సదరు యువకుడు నిరాకరిస్తూ వస్తున్నాడు. దీంతో విస్తు చెందిన సదరు యువతి పెళ్లి చేసుకోవాలని గట్టిగా నిలదీసింది. గత కొన్ని రోజుల క్రితం



జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, అయితే భద్రం కోరిక మేరకు 15 రోజులు సమయం ఇచ్చారని, శనివారం పెళ్లి చేసుకోవాల్సి ఉండగా భద్రం కనిపించకుండా పారిపోయాడు. ఇక తనకు న్యాయం జరగదని భావించి న్యాయ పోరాటానికి దిగింది. బాధితురాలు చేస్తున్న మౌన పోరాటానికి మహిళా సంఘాలు మద్దతు తెలిపారు.

# కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఎదుట ఆందోళన

## హెచ్‌ఎం నాగేశ్వరరావు ఆకస్మీక బదిలీని రద్దు చేయాలి

*కామేపల్లి, ప్రభాతవార్త:*

ప్రధానోపాధ్యాయులు డిఎస్ నాగేశ్వరరావు ఆకస్మిక బదిలీని వెంటనే రద్దు చేయాలని



డిమాండ్ చేస్తూ విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు ఆదివారం ఆందోళన నిర్వహించిన సంఘటన మండల కేంద్రమైన కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల నుండి గత ఏడాది క్రితం ఈ ఆశ్రమ పాఠశాలకు హెచ్‌ఎంగా డిప్యూటేషన్‌పై నాగేశ్వరరావు



వచ్చారు. ఆయన విద్యార్థినీలపై ప్రత్యేక దృష్టి సారించి గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్ఎస్‌సి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను విద్యార్థినిలు సాధించేలా కృషి చేశారు. ఏడాది కాలంలో పాఠశాల రూపు రేఖలను పూర్తిగా మార్చారు. ఈ ఏడాది 100 ప్రవేశాలు జరగడంలో హెచ్‌ఎం పాత్ర మరువలేనిదని చెప్పవచ్చు. శనివారం ఈ



హెచ్‌ఎంను ఆకస్మికంగా బదిలీ చేయడంతో విద్యార్థులు మీరెల్లోద్దంటూ కన్నీరు పెట్టుకుంటూ అడ్డుకున్నారు. ఇటీవల పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు కాకపోవటంతో విద్యార్థినీలు ఆందోళనకు దిగారు. వారికి హెచ్‌ఎం అండగా నిలిచారు. దీంతో హెచ్‌ఎంను కావాలనే కొందరు బదిలీ చేయించారని విద్యార్థినీలు వారి



తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆరోపించారు. విద్యార్థినీల ఆందోళన వద్దకు చేరుకున్న పోలీసులు వారికి ఎంత నచ్చచెప్పినా వినకపోవడంతో ఖమ్మం డీడీ కృష్ణనాయక్‌తో విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడించారు. హెచ్‌ఎంను తిరిగి పాఠశాలకు పంపిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

# ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## సీఐటీయు మహాసభ విజయవంతం

*కామేపల్లి, ప్రభాతవార్త:*

కామేపల్లిలో ఆదివారం ఉప్పరి సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సీఐటీయు మండల 7వ, మహాసభ విజయవంతం అయింది. సభలో కార్మికుల సమస్యలు, సాధించిన సమస్యలు, భవిష్యత్ పోరాటాలపై తగిన కార్యాచరణను రూపొందించారు. సీఐటీయు జిల్లా నాయకులు మాచర్ల గోపాల్, రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ పాల్గొని ప్రసంగించారు. పాలక ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారంతో పాటు, వారి సంక్షేమానికి కృషి చేయాలని అన్నారు. పంచాయితీ కార్మికులు, మధ్యాహ్న



భోజన వర్కర్ల వేతనాలు, పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలు ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. 18 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల ప్రధాన కార్యదర్శిగా జాస్తిపల్లికి చెందిన ఉప్పతల వెంకన్న, అధ్యక్షులుగా గోవింద్రాల బంజరకు



చెందిన ఉప్పరి సూర్యనారాయణలు ఎన్నికైయ్యారు. సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. తమ కృషికి కార్మికులందరూ సహకరించాలని కోరారు. ఈ మహాసభలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేత దుగ్గి పాపారాణి, రమణ, సహాయ కార్యదర్శి నరాటి నాగేశ్వరరావు, కన్నెబోయిన హన్మంతరావు, సురేష్, గోవిందమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

## అక్రమ డిప్యూటేషన్‌ను తక్షణమే రద్దు చేయాలి

### అదే పాఠశాలలో హెచ్‌ఎం నాగేశ్వరరావును కొనసాగించాలి

*కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:*

కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎస్ నాగేశ్వరరావును అదే పాఠశాలలో కొనసాగించాలని యుటీఎఫ్ కామేపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం. నర్సింహారావు, వి. శ్రీనివాసరావు ఆదివారం డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం మధ్యలో అక్రమ డిప్యూటేషన్‌ను తక్షణమే నిలిపివేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న 200మంది విద్యార్థినిల గోడును ఆవేదనను అర్థం చేసుకొని వారికి న్యాయం చేయాలని, వారి మనోభావాల్ని గౌరవిస్తూ అదే పాఠశాలలో కొనసాగే చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. వాస్తవంగా ఈ సంవత్సరం పాఠశాలలో పూర్తి స్థాయిలో విద్యార్థుల ప్రవేశాలను తీసుకోవడం నుండి వారి యొక్క భవిష్యత్తుకు బాట వేయడంలో విశేషంగా శ్రమించి ఐటీడీఏ పాఠశాలల్లోని అత్యధికంగా అడ్మిషన్లు నింపి విశేషంగా కృషి చేసిన డిఎస్ నాగేశ్వరరావుని అదే పాఠశాలలో కొనసాగేలా ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సౌకర్యాలు కల్పించాలని కోరడం అన్యాయమా...? విద్యార్థుల సంక్షేమం కోసం నాణ్యతను కోరడం ఆ ప్రధానోపాధ్యాయుడి పాపమా, శాపమా...? పాఠశాలలో ఉన్న విద్యార్థినిలు 200మంది ఆ ప్రధాన ఉపాధ్యాయుడు పాఠశాలను విడిచి వెళ్ళేటప్పుడు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ పాఠశాల గేటును మూసి రోధించారని అన్నారు. సంబంధిత అధికారులు విద్యార్థులు ఆవేదనను పరిశీలించి ఆ ప్రధానోపాధ్యాయుడ్ని తిరిగి అదే పాఠశాలలో కొనసాగించేలా చూడవల్సిందిగా టిఎస్ యుటీఎఫ్ కార్యవర్గం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నాగుల్‌మీరా, సోమయాచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మునుగోడులో అభివృద్ధికే పట్టం : బోయినపల్లి



*అన్నపురెడ్డిపల్లి, నవంబరు 06, ప్రభాతవార్త*

మునుగోడు ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టి ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పారని మండల బి.ఆర్.యస్ అధ్యక్షులుబోయినపల్లి సుధాకరరావు అన్నారు. ఆదివారం మునుగోడు ఓట్ల లెక్కింపులో 10309 ఓట్ల భారీ మెజారిటీతో బి.ఆర్.యస్ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంతో పాటు యర్రగుంట ప్రధాన సెంటర్లోనాయకులు, అభిమానులతో కలిసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఆర్.యస్‌ను అణగదొక్కేందుకు ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు తమవైపే ఉన్నారనటానికి ఈ బై ఎలక్షన్లే నిదర్శనమని, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కూడా గెలుపు తమదేననిధీమా వ్యక్తం చేశారు.

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ మృతి

*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నంశెట్టి రామకృష్ణ ఆదివారం మరణించారు. గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఆలయ ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. రామకృష్ణ ఆకస్మిక మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరరావును కొనసాగించాలి...

### బాలికలు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం

*కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:*



కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డీఎస్ నాగేశ్వరరావును యధావిధిగా కొనసాగించాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్వీ రాకేష్ ఆదివారం డిమాండ్ చేశారు. డిప్యూటేషన్‌ను రద్దు చేసి తన సొంత పాఠశాలకు పంపడంతో బాలికలు నాగేశ్వరరావును తమ పాఠశాలలోనే కొనసాగించాలని కోరుతూ హెచ్‌ఎంను చుట్టుముట్టు కన్నీళ్ళు మున్నీరుగా విలపించారు. హెచ్‌ఎం నాగేశ్వరరావుని ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎంగానే కొనసాగించాలని ఆశ్రమ పాఠశాల బాలికలు, వారి తల్లిదండ్రులు ఆశ్రమ పాఠశాల ఎదుట చేసిన ఆందోళనకు పీవైఎల్ మండల కమిటీ పక్షాన సంఘీభావం తెలియజేశారు. హెచ్‌ఎం నాగేశ్వరరావును ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ ం

**ములకలపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** భారత కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920 అక్టోబర్ 31న ఆవిర్భావం చెంది 103ఏళ్ళు కల్గిన ఏకైక ఘనమైన పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దక్కిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. ములకలపల్లి, రాజుపేట, పూసుగూడెం, జగన్నాథపురంలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ...కార్మికవర్గ అభివృద్ధి కోసం అనేక చట్టాలు 44 లేబర్ కోడ్‌లు సాధించి, కార్మిక ఉద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందని లాలలజపతిరాయ్, జవహార్‌లాల్ నెహ్రూ, వీవీ గిరి, ఇంద్రజిత్ గుప్త లాంటి ఉద్దంతులు ఏఐటీయూసీకి నాయకులుగా ఉన్నారని అన్నారు. పోరాటాల ద్వారా పరిశ్రమలు, బ్యాంక్స్ , జాతీయ కరణ చెయ్యగా 70ఏళ్ళు కాపాడిన ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడి దారులకు అమ్మకాలు చేస్తున్నరని విమర్శలు చేశారు.




# కేసీఆర్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మోకాళ్ళపై కూర్చుని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 83 రోజులుగా నిరాహార దీక్ష చేస్తూ 437 సర్వే నెంబర్‌లోకి వచ్చిన గోదావరి వరద ముంపు ప్రాంతాల ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ మెట్ట ప్రాంతంలో పక్కా ఇండ్లను నిర్మించి ఇస్తామన్న హామీని కోరుతూ నిలబెట్టుకోవాలని ఆదివారం మోకాళ్లపై కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయు మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గోదావరి వచ్చి ముంపుకు గురై కట్టుబట్టలతో నిరాశ్రయులైన ప్రజలను ఉద్దేశించి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పదివేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని మెట్ట ప్రాంతంలో ముంపు ప్రాంత ప్రజలకు నిర్మించి ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ మండల తహసీల్దార్, సబ్ కలెక్టర్, కలెక్టర్‌కి అనేక సార్లు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేదని, గోదావరి వరద ముంపు ప్రాంత ప్రజల పట్ల



ప్రభుత్వ అధికారులు పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచిది కాదని ఆయన అన్నారు. అనేక రోజులుగా చంటి పిల్లలతో ముసలివారుతో పాటు అనేక మంది వానకు తడుస్తూ ఎండకు ఎండి చలికి వణుకుపోతూ మంచు కురుస్తున్న ఆ మంచులోనే ఉంటున్న ఈ ప్రభుత్వానికి కనికరం లేదని ఆయన అన్నారు. పిల్లలు, వృద్ధులు ఈ మంచుతో అస్వస్థతకు గురవుతున్నారని, పాము, తేలు కరిచి అనేక మంది హస్పటల్‌లో చేరుతున్నారని, మలేరియా డెంగ్యూ రోగాలతో ఇప్పటికే చాలామంది వరద బాధితులు హాస్పిటల్‌లో ఉన్నారని ఆయన అన్నారు. కలెక్టరుకు, బూర్గంపహాడ్ తహసీల్దార్ సర్వే చేసి నివేదిక ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం స్పందించి 437 సర్వే నెంబర్ భూమిని వరద ముంపు ప్రాంత ప్రజలకు కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని అలాగే సర్వే నెంబర్ 10, 262, 437, 438, 452, 453, 454 లలో ఖాళీగా ఉన్న భూమిని ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్‌రెడ్డి, సత్యనారాయణ, ఆర్.లక్ష్మి, లలిత, జ్యోతి, జీనత్, వర్స రమాదేవి, ముంతాజ్, అనంత లక్ష్మి, లక్ష్మీ, బట్టు రవి, మంగిలాల్, వహీద్ పాషా, ఎస్‌డి రఫీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ విజయం పట్ల ఆనందోత్సాహ బైక్ ర్యాలీ

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఉపాధ్యక్షులు పోలిన లంకరాజు, ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరావు, పీఏసీఎస్ డైరెక్టర్ ముమ్మనేని అరవింద్‌ల ఆధ్వర్యంలో మునుగోడు ఉప ఎన్నిక విజయోత్సవ సందర్భంలో భారీ బైక్ ర్యాలీ ద్వారా చర్ల మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్ల టౌన్ అధ్యక్షులు ముమ్మనేని సత్యసంపన్, సీనియర్ నాయకులు ఎస్‌డీ.అజీజ్, దొడ్డి తాతారావు, మండల కార్మిక శాఖ అధ్యక్షులు ఇర్ప వసంత్, ఉద్యమ నాయకులు మెహబూబ్ పఠాన్, సత్యనారాయణపురం పీఏసీఎస్ డైరెక్టర్ బిక్షం, సోషల్ మీడియా కార్యదర్శి నెర్రిబోయిన చంద్రశేఖర్, మొగలపల్లి గ్రామకమిటీ అధ్యక్షులు ఎడ్ల రామదాసు, కేశవపురం సర్పంచ్ కోరం నాగేంద్ర, మండల కమిటీ సభ్యులు తోటమళ్ల రవి, సిద్ది సంతోష్, ఎస్‌సీ సెల్ నాయకులు కొంబత్తిని రాము, మండల యూత్ రావుల కిషోర్, తడికల బుల్లబ్బాయి, కొంగురు సోమరాజు, తోటమళ్ళ సందీప్, తోటమళ్ళ వెంకటేశ్వర్లు, గణేష్, మచ్చ రాము, ఆంబోజు సతీష్, గంపల రమేష్, జెట్టి శ్రీను, తడికెల వెంకటేశ్వర్లు, కర్రి నరసింహామూర్తి, వల్లి చంటి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరులోని ఆదర్శనగర్‌కు చెందిన తమ్మిశెట్టి సరితకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. తమ్మిశెట్టి శ్రీను అనంత దంపతుల పెద్దకుమార్తై సరిత ఎస్ఎస్‌సీలో 10 గ్రేడ్, ఇంటర్‌లో 898 మార్కులు సాధించింది. ఉన్నత చదువులు చదవాలని కోరిక వున్నా నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతుంది. ఇదిలా ఉండగా తండ్రి శ్రీనుకు 2018వ సంవత్సరంలో పెరాలసిస్ వచ్చి కాలు చేయి పడిపోయింది. వారి స్థోమతకు మించి అప్పులు చేసి వైద్యం చేయించిన కాలు చేయి పూర్తిగా నయం కాలేదు. భార్య అనంత



కూలీ పనికి వెళ్లుతూ ఇద్దరూ పిల్లలను చదివిస్తుంది. ప్రస్తుతం సరితను జీఎన్ఎమ్ కోర్సు లో జాయిన్ చేశారు. కాలేజీ ఫీజు, హస్టల్ ఫీజుకు ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్న విషయాన్ని తెలుసుకున్న నేస్తం ట్రస్ట్ సభ్యులు ఆదివారం వారి వద్దకు వెళ్ళి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ సరిత జీఎన్ఎం కోర్సు మూడు సంవత్సరములు పూర్తి అయ్యే వరకు ఆర్థికంగా సహాయం చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి, వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, జాయింట్ సెక్రటరీ ఆవుల శివనాగిరెడ్డి, సభ్యులు జింకల రాంగోపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామకొండా రెడ్డి, డి.బాలనారాయణ రెడ్డి, కైపు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

భద్రాచలంక్రైం ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం గోదావరి నది స్నానఘట్టాల ప్రాంతం సమీపంలో గోదావరి నదిలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది. స్నానానికి వెళ్ళిన భక్తులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి పోలీసులు విచారించగా మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామానికి చెందిన మంద శివప్రసాద్ మతిస్థిమితం సరిగా లేక 3 తేదీన ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వచ్చి భద్రాచలం వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలియవచ్చింది. మృతుడి సోదరుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు.

## దుమ్ముగూడెంలో బిజేపీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని, ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ డి.త్రినాథరావు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. బిజేపీ మండల కమిటీ సమావేశం డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలోని పోలింగ్‌బూత్ వారీగా కమిటీలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని, కేంద్ర ప్రభుత్వం, రైతుల కోసం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బిజేపీ జిల్లా కార్యదర్శి కణితి లక్ష్మి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి జెట్టి వెంకటరాజు, మండల అద్యక్షకార్యదర్శులు తెల్లం శేఖర్, వసంతరావు, కిసాన్‌మోర్చా అధ్యక్షులు తెల్లం చలపతి, ఉపాధ్యక్షులు నాగరాజు, ఓసీ మోర్చా అధ్యక్షులు బత్తుల అర్జున్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మోతుకూరి రాద, ఆ పార్టీ నాయకులు కొర్సా గంగారాజు, కారం చిన్నయ్య, రాము, సురేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో గెలుపు బిఆర్ఎస్ పార్టీ దేశరాజకీయాలకు మలుపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మునుగోడులో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందని ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నెం సత్యనారాయణమూర్తి అన్నారు. మునుగోడు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించిన సందర్భంగా లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచను పేల్చి విజయోత్సవ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ .. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎవరు ఎన్ని జిత్తులు చేసినా బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు అడ్డుకోలేకపోయారని, ఈ విజయం ఉత్సాహంతో బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో దూసుకుపోతుందని ఆయన అన్నారు. జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీటీసీ మడకం రామారావు, అధికార ప్రతినిధి ఎం.డీ.జానిపాషా, ఉపాధ్యక్షులు తునికి కామేశ్వరరావు, ప్రచార కమిటీ అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు, బిసీసీబీ డైరెక్టర్ కాలువ పూర్ణయ్య, ఆ పార్టీ నాయకులు కెల్లా శేఖర్, జైసింహా, మద్దుకూరి సంకీర్తి, పాల్గొన్నారు.

## అటికం రవీందర్ గౌడ్ కు సర్ధార్ పాపన్న గౌడ్ జాతీయ అవార్డు

హసన్‌పర్తి నవంబర్6(ప్రభాతవార్త:

మండలానికి చెందిన 55వ డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్ గౌడ్ కి బహుజన సాహిత్య అకాడమీ వారు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ అవార్డు కు ఎంపికయ్యారు. వారికి ఈ సందర్భంగా జాతీయ అవార్డును మంజూరు పత్రాన్ని గజాల గోవర్ధన్ రాష్ట్ర అవార్డు సెలెక్షన్ కమిటి సభ్యులు చేతుల మీదుగా అందచేయడం జరిగింది. శ్రీ అటికం రవీందర్ గౌడ్ ఈ నెల నవంబర్ 13న దేశ రాజధాని అయినా న్యూఢీల్లీ లో 26 రాష్ట్రాల బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల మహసభ వేదిక పై ఇట్టి అవార్డు ను అందుకోబోతునట్టు గజాల గోవర్ధన్ ప్రకటించారు.



# బీజేపీ ప్రలోభాలకు లొంగని మునుగోడు ప్రజలు

## -కేసీఆర్ సంక్షేమ పాలనకే ప్రజల మద్దతు -మధిరలో విజయోత్సవ ర్యాలీలో కమల్‌రాజ్



*మధిర, నవంబర్ 6, ప్రభాతవార్త :*
రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలో కొనసాగుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు పాలనకు మునుగోడు ప్రజల మద్దతుగా నిలిచారని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆదివారం పేర్కొన్నారు. మునుగోడు ఫలితాల అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి బాణాసంచా కాల్చి బాణాసంచా కాల్చి కాల్చి మిఠాయిలు పంచుతూ సంబురాలు నిర్వహించారు. పాఈర్ట కార్యాలయం నుండి మోటార్ సైకిల్ ర్యాలీతో తెలంగాన తల్లి విగ్రహం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్న విధానాన్ని దేశ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇదే విధానాన్ని మునుగోడులో అమలు చేసి ప్రజలను ప్రలోభాలకు గురిచేసి గెలవాలనుకున్నారని, దీనిని ప్రజలు గుర్తించి తగిన గుణపాఠాన్ని ఆ పార్టీ అభ్యర్థిని ఓటనే వజ్రాయుధంతో ఓడించడం ద్వారా చెప్పారని లింగాల పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నిక జరిగినా ప్రజల మద్దతు విజయం టీఆర్ఎస్ పార్టీదేనని మరో మారు మునుగోడు ప్రజలు తేల్చి చెప్పారని అన్నారు. ప్రజలు తెరాస పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్న దిశగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేయనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పట్టణ ప్రజాప్రతినిధులు పార్టీ బాధ్యులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మధిర స్విమ్మర్స్ వన సమారాధన



*మధిర, నవంబర్ 6, ప్రభాతవార్త :*
కార్తీకమాస వనభోజనాలను ఆదివారం స్విమ్మర్నస అసోసియేషన్ ఆద్వర్యంలో కిష్టాపురం గ్రామంలోని మామిడితోటలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ ఆద్వర్యంలో ప్రతి ఏడాదిలాగే ఈ విడత కూడా మతసామరస్యాన్ని ప్రతిభింబించేలా ఐకమత్యానికి నిదర్శనంగా క్లబ్ సభ్యులతో పాటు పట్టణంలో చెందిన పలువురు కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. సాంప్రదాయ సిద్దంగా మామిడి తోటలో తొలుత సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యక్రమం నిర్వహించుకోవడం ఆనందంగా ఉన్నదని అన్నారు. స్విమ్మింగ్‌లో శిక్షణ ద్వారా ఆరోగ్యానికి మెలకువలను అందించడంతో పాటు వివిధ పోటీలలో పాల్గొని ఈ ప్రాంతానికి క్రీడల్లో గుర్తింపును తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# బయ్యారంలో టిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ



*బయ్యారం ప్రభాతవార్త:*
మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుతో బయ్యారం మండలంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు గ్రూపులుగా విడిపోయి అదివారం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. టిఆర్ఎస్‌లో ఉన్న గ్రూపుల లొల్లీ ఈ విజయోత్సవం సందర్బంగా మరోసారి బయటపడింది. ఈ మండలంలో మంత్రి జడ్‌పి చైర్మన్‌ది ఒక గ్రూపుగా, యంపి ది ఒక గ్రూపుగా ,ఎమ్మెల్యేది ఒక వర్గంగా విడిపోయి పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. విజయోత్సవర్యాలీ ఎమ్మెల్యేవర్గంకు నాయకత్వం వహిస్తున్న వైస్ యంపిపి టిఆర్ఎస్ మండల అద్యక్షుడు తాతాగణేష్ .సొసైటి వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ , గండు రాంమూర్తి అద్వర్యంలోకొత్తపేట .బయ్యారం మండల కేంద్రంలో టపాసులు పేల్చీ విజయోత్సవ ర్యాలీని బారిస్థాయిలో నిర్వహించారు .అదేవిదంగా మంత్రి అనుచరులు బయ్యారం సొసైటి చైర్మన్ మూలమదూకర్‌రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి నాయకత్వంలో మండలకేంద్రంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు .ఈ రెండు వర్గాలు కూడా మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోనే రెండు వందల గజాల దూరంలోనే వేరువేరుగా టపాసులు పేల్చీ విజయోత్సం చేశారు. అట్లనే కొత్తపేటలో యంపి వర్గంగా చెప్పుకునే భూక్యాప్రవీణ్ నాయకత్వంలో విజయోత్సర్యాలీ అపై టపాసులు కాల్చారు. కొత్తపేటలో ఎమ్మేల్యేవర్గంకు చెందిన తాతాగణేష్ అద్వర్యంలో వేరుగానే విజయోత్సర్యాలీ చేపట్టారు. ఒకే పార్టీకి చెందిన నాయకులు ఒకే గ్రూపుగా విజయోత్సం జరపాల్సి ఉండగా మూడు వర్గాలు విడిపోయి ఎవ్వరివారుగానే విజయోత్సవాలు జరిపారు.






## బీపీ, షుగర్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



*బోనకల్, నవంబర్ 6, ప్రభాతవార్త :*
బీపీ, షుగర్ వ్యాదులతో అప్రమత్తంగా ఉండాలని మేఘశ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి వపన్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాష్‌రావు జ్ఞాపకార్థం మేఘశ్రీ హాస్పిటల్ నందు నిర్వహించే బీపీ, షుగర్ ప్రత్యేక మెగా క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. బీపీ, షుగర్ పేషంట్లు అవగాహన లోపంతో సరైన వైద్యం పొందక పక్షపాతం, బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులకు గురౌతున్నారన్నారు. బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యం కోసం ఖమ్మం ఇతరత్ర పట్టణాలకు వెళ్ళి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉండదన్నారు. వీరికి సమయంతో పాటు నెలకు రూ. 1000ల నుండి రూ. 2వేల వరకు ఖర్చు తప్పుతుందన్నారు. ఈ ప్రత్యేక క్యాంప్‌లో రూ. 100లకే నెలకు సరిపడ బీఫీ, షుగర్ మందులు అందజేస్తున్న బత్తినేని ఛారిట్రబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ఈ క్యాంపు మండలంలోని బీఫీ, షుగర్ పేషేంట్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బతినతనేని చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు తోము రోషన్‌కుమార్, సీపీఐ మండల కార్యదర్శి ఎంగల ఆనందరావు, సీపీఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, ఏలూరి పూర్ణచందు, బీజేపీ నాయకులు ఏనుగు సుమన్, దంత వైద్య నిపుణులు సోమనపల్లి ఉదయ్‌కిరణ్, క్యాంప్ నిర్వహకులు ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాధ్, ఫిజియోథెరపిస్ట్ షేక్ తాజ్, ల్యాబ్ టెక్నీషియన్లు యంగల గిరి, భవాని పాల్గొన్నారు.

## బోనకల్‌లో టీఆర్ఎస్ సంబురాలు



*బోనకల్, నవంబర్ 6, ప్రభాతవార్త :*
ఇక్కడి ఖమ్మం బస్టాండ్ సెంటర్‌లో మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ విజయం సాధించిన సందర్బంగా టీఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీ మండల నాయకులతో కలిసి ఆదివారం విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బంధం శ్రీనివాసరావు, రైతు కన్వీనర్ వేమూరు ప్రసాద్, రామాపురం గ్రామ సర్పంచ్ వేణు, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు పంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబియస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

*నెల్లికుదురు, నవంబర్ 06, ప్రభాతవార్త:*
జాతీయ స్థాయిలో ఎంబిబియస్ సీటు సాధించిన మండలంలోని రతిరాం తండకు చెందిన విద్యార్థి సోమన్నను ఎంపీటీసి, బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి మదన్ ఆదివారం గ్రామంలోనే ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి జాతీయస్థాయిలో ఎంబిబియస్‌లో ర్యాంకు సాధించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థి సోమన్నను ఆదర్శంగా తీసుకొని గ్రామాలలో విద్యార్థులు ఉన్నతస్థాయికి రావాలని కోరారు.




## టీఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ

*జూలూరుపాడు, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల జూలూరుపాడులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చౌడం నర్సింహారావు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో లేళ్ల వెంకటరెడ్డి, యల్లంకి సత్యనారాయణ, దారావత్ రాంబాబు, నాగరాజు, మోదుగు రామకృష్ణ పాల్గొన్నారు.

## రూ.18 వేల కోట్లకు అమ్ముడుపోయింది ఎవరు ?

*కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



రూ.18 వేల కోట్లకు అమ్ముడుపోయింది ఎవరని.. కమ్యూనిస్టులను విమర్శించే అర్హత రాజగోపాల్‌రెడ్డికి లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక రాజగోపాల్‌రెడ్డి మతిచెలించి మాట్లాడుతురన్నారని అన్నారు. హుందాగా అంగీకరించాల్సిన రాజగోపాల్‌రెడ్డి తన ఓటమిని జీర్ణించుకోలేక కమ్యూనిస్టులపై అవాకులు చవాకులు పేలుతున్నాడని, చైతన్యం కలిగిన తెలంగాణ గడ్డమీద మతోన్మద బీజేపీ ముప్పును వామపక్షాలు ముందే పసిగట్టి అరాచక, ఉన్మాద చర్యలను తెలంగాణలో కొనసాగకూడదన్న నిర్ణయంతోనే టీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామన్నారు. కమ్యూనిస్టుల కారణంగానే ఓడిపోయానని రాజగోపాల్‌రెడ్డి ప్రకటించడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు.



## మునుగోడు తెరాస గెలుపు పట్ల సంబరాలు

*ములకలపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త :*

మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకరరెడ్డి విజయం సాధించడం పట్ల మండల కేంద్రమైన ములకలపల్లిలో టీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి డప్పు వాయిద్యాల మధ్య సంబరాలు చేశారు. మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ బీజేపీ కుట్రలు, కుతంత్రాలకు మునుగోడు ప్రజలు సరైన బుద్ధిచెప్పారని, టీఆర్ఎస్ వైపై మునుగోడు ప్రజలు ఉన్నారన్నారు. ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ మెహరామణి, మండల కార్యదర్శి శెనగపాటి అంజి, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని ఎదుర్కొనే దమ్ము ఎవరికీ లేదు : ఎమ్మెల్యే

*పాల్వంచ, నవంబర్ 6 - ప్రభాతవార్త:*

మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం పట్ల ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. కేసీఆర్‌ని ఎదుర్కొనే దమ్ము వేరెవరికి లేదని అన్నారు. ఆదివారం జరిగిన లెక్కింపుల్లో టీఆర్ఎస్ విజయం సాధించడంతో పాండురంగాపురంలో మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్‌కి తిరుగులేదని, ఆయన పరిపాలనకు మునుగోడు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారని, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ విజయం సాధిస్తారన్నారు.



ఈకార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కొత్వాల శ్రీనివాసరావు, బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, మంతపురి రాజుగౌడ్, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, భూక్యా శంకర్, రవీందర్‌లు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సంబురాలు

*చంద్రుగొండ, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



అశ్వారావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండల కేంద్రం ప్రధాన సెంటర్‌లో మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అబ్యర్థి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మేడ మోహన్‌రావు ఆధ్వరర్యంలో టపాసులు పేల్చి సంబురాలు నిర్వహజంచారు. గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, చంద్రుగొండ టౌన్ మండల అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, నరుకుల్లా వాసు, వంకాయలపాటి బాబురావు, సత్తి నాగేశ్వరరావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, కేలోతు శ్రీనివాస్ నాయక్, చేపలమడుగు రామరాజు, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, బీలు నాయక్, గుగులోత్ రమేష్, శీలం సీతారాం రెడ్డి, మందా అనీల్, జంపుల రాంబాబు, బాలు నాయక్, బోడ శ్రీను, పోతురాజు రాజా, దాసరి వెంకటేస్, మధు, గోపాలరావు, జడ వెంకయ్యలు పాల్గొన్నారు.

## శ్రీ మిత్ర మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖులకు ఘన సన్మానం

*హసన్ పర్తి నవంబర్ 6ప్రభాతవార్త:*

ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన శ్రీ అచ్చ సుదర్శన్, వాసవి క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన అప్పని శంకర్ లకు శ్రీ మిత్ర మండలి ఎస్.ఎస్.సి బ్యాచ్ అధ్యక్షులు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుతోట రమేష్ మాట్లాడుతూ విధ్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో ముఖ్యము అదే విధంగా ఒక కుల సంఘ అబివృద్ధిలో అధ్యక్షుని పాత్ర కూడా అంతే ముఖ్యం అని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మిత్ర మండలి సభ్యులు బెనికి సురేష్, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్ధమ్మ కిషోర్, గోపరాజు, బిక్షపతి ప్రకాష్, మెర్గు కిషన్, నల్ల రాజు,ఎల్ఐసి రమేష్, కామారపు బాలకృష్ణ, గడ్డం రవీందర్, మాటేటి కుమారస్వామి, వరుస రాజేంద్రం, కుమారస్వామి ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మాలమహానాడు పంజాబ్‌గడ్డ అధ్యక్షుడిగా హరినాథ్

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



రామవరం పంజాబ్‌గడ్డ మాలమహానాడు అధ్యక్షుడిగా వాకపల్లి హరినాథ్ నియమితులయ్యారు. నియోజకవర్గ అధ్యక్షుడు గుడివాడ రాము అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పంజాబ్‌గడ్డ కమిటీని వేసి సమావేశాన్ని నిర్వహించారు. సలహాదారులుగా పెయ్యాల రంగారావు, రాజాని, దేవదాస్, మండల రాజేశ్వరరావు, గుర్రం మురళీకృష్ణ, చింతల రాజేష్, వాకపల్లి గణపతిలకు నియామక పత్రాన్ని అందించారు.

## చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో సంబురాలు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. రామవరంలోని ఆమె నివాసం వద్ద టీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొని బాణసంచాలు కాల్చారు. స్వీట్లు తినిపించుకున్నారు. 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, గౌస్, ఖాజా, సత్యనారాయణ, షరీఫ్, బాబ్‌జానీ, అరుణ్, తిరుపతి, సుందర్, సందీప్, లక్కీ, మిల్కీ, వార్డు ప్రజలు, వాణి, లక్ష్మీ, రాణి, భారతి, సత్యవతి, కోమలి, వాసుకి, శిరీష, పాల్గొన్నారు.

# మహిళా పొదుపు సంఘాలు అభివృద్ధి చెందాలి

*మామునూర్ నవంబర్ 06, ప్రభాతవార్త:*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామం గాడిపెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మహిళా పరస్పర పొదుపు సంఘాల మహాసభకు స్థానిక కార్పోరేటర్ గద్దెబాబు ముఖ్య అథిదిగా హజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పొదుపు ద్వారా ఆర్ధికంగా బలోపేతం కావాలని కుటుంబ కర్చులు తీర్చుకుంటూ మందుకు వెల్లడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు. మహిళలు సంఘాలతో ఆర్ధికంగా ఎదిగి తోటి వారికి ఆదర్శనీయంగా నిలవాలని అన్నారు. అనంతరం మహిళా సంఘాల నాయకురాల్లను శాలూతో ఘనంగా సన్మానించాను. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి డైరెక్టర్ తుమ్మ రవిందర్, పాక్స్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్, సోల్తి నరరేందర్, వాగ్దేవి రాఘవేందర్ రెడ్డి, దొంతి కృష్ణారెడ్డి, జనుపాల రాంబాబు, పసుపూరి నవీన్, టోని, రవిందర్, రాజు,పాల్గొన్నారు

# మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**- రూ.4 కోట్లతో పలు**

**అభివృద్ధిపనులకు శంకుస్థాపన**

*పాల్వంచ రూరల్, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదివారం నాడు విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ.4 కోట్లతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. సూరారం, పునుకుల, పుల్లాయిగూడెం, సోములగూడెం, భిక్కునాయక్ తండా, జగన్నాథపురం, నాగారం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పలు గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. భారీ ఎత్తున ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెంనియోజకవర్గం సుమారు రూ.3 వేల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. అభివృద్ధిలో వెనకడుగు వేసేది లేదు, సూర్యచంద్రులు ఉన్నంత వరకు అభివృద్ధి కార్యక్రమాలు కనబడాలన్నదే నా సంకల్పం, లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు బరపాటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, మల్లెల శ్రీరామూర్తి, పూసల విశ్వనాథం, ఎంపీటీసీలు భూక్యా శంకర్, మద్దుల వీరమోహన్‌రావు, అజ్మీరా నేజీ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ ప్రమాన్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు మార్గం సుగమం

**- టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్**

*కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం ఈ ఏడాది నుంచి జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌గా సమర్పించడం కోసం మార్గం సుగమం అయిందని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే ఎంపికను ఇప్పుడు పొందుపర్చడం జరిగిందని, ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది నవంబర్ నుంచి విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్లను సమీపంలోని ఏదైనా ఆధీకృత మీ సేవా కేంద్రాల్లో బయోమెట్రిక్ చేయించుకోవాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగులు సీఎంపీఎఫ్ పెన్షన్, సీపీఆర్ఎంఎస్ లైఫ్ సర్టిఫికెట్ కోసం జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో ఒకే మాధ్యమం ద్వారా విడివిడిగా ఈ ఏడాది నవంబర్ 30వ తేదీ వరకు సమర్పించడానికి అవకాశం కల్పించారన్నారు.

## అక్రమయ పద్ధతిలో ఇంటి నంబర్లు, కరెంట్ మీటర్లు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి

*పాల్వంచ, నవంబర్ 6 - ప్రభాతవార్త:*

అక్రమ పద్ధతిలో ఇంటి నంబర్లు, కరెంట్ మీటర్లు పొందిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. రెండు సంవత్సరాలుగా గ్రామసభ నిర్వహించన్నందున పాలకమండలిని రద్దు చేయాలని కోరారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండలంలోని లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్‌లపై చర్యలు తీసుకోవాలని, వారికి సహకరించిన అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలిచిన నాటి నుంచి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోయిందని, గతంలో సర్వే నంబర్ ఒకటిలో సుమారు 900 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండేదని, అందులో నుంచి భూమి ఆక్రమించే క్రమంలో భాగంగా ఇంటి నిర్మాణాలు చేపట్టకుండానే అక్రమ పద్ధతిలో ఇంటి నంబర్లు పొందారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, జెట్టి ఆనందరావు, మల్లికా, కుమారి, అనీల్, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.



## గిరిజన వసతి గృహాల సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*పాల్వంచ రూరల్, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ అన్నారు. గత తొమ్మిది రోజులుగా వారు చేస్తున్న దీక్షలకు ఆదివారం ఆయన మద్దతు తెలిపారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం కానీ, ఐటీడీఏ అధికారులు కానీ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల ఆకలిని తీర్చే ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా వారితో చాకిరి చేయించుకొని వారికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. వీరయ్య చౌదరి, సాయిరాం, సేవ్యా, వెంకట్రావ్, కృష్ణకుమారి, కాంతమ్మ, సరోజిని, నాగరత్నం, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బొల్లికుంట గ్రామంలో ఉచిత మెగా వైద్యశిభిరం

**..స్థానిక కార్పోరేటర్ గద్దెబాబు**

*మామునూర్ నవంబర్ 06, ప్రభాతవార్త:*

గ్రేరర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో ఉచిత మెగా వైద్యశిభిరం స్థానిక కార్పోరేటర్ గద్దెబాబు ప్రారంబించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో మంచి కార్యక్రమాలు పేదలకోసం చేస్తున్న డా.ఆకారపు రాజగోపాల్ సేవలు అబినందనీయమని ఇలాంటి ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించడం సంతోషమని స్ధానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి డైరెక్టర్ తుమ్మ రవిందర్, పాక్స్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సోల్తి నరేందర్, పసునూరి నవీన్, దొంతి వీరారెడ్డి, పసునూరి శ్రీకాంత్, స్తానిక ప్రజలు పాల్గొన్నారు.







## పద్మశాలీ ఉద్యోగ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*చుంచుపల్లి, నవంబర్ 6 - ప్రభాతవార్త:*



తెలంగాణ పద్మశాలీ ఉద్యోగ సంఘం జిల్లా నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండలంలోని మూన్ హోటల్‌లో ఈ మేరకు జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా గంజి రాంమోహన్‌ను ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా అనంతుల లక్ష్మీనారాయణ, వైస్ ప్రెసిడెంట్‌లుగా చిన్న నాగేశ్వరరావు, గంజి సతీష్‌కుమార్, ధనం నరసింహారావు, కాటబోయిన ఉమేశ్వరిలను ప్రకటించారు.




## మణుగూరులో టీఆర్ఎస్ శ్రేణుల విజయోత్సవ సంబురాలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్6:*

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల ఆదివారం మణుగూరు మండల టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. మణుగూరు పట్టణంలోని తెలంగాణ భవన్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఆనందంతో టపాసులు కాల్చి, నృత్యాలు చేస్తూ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పినపాక నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు డి.కవిత, పట్టణ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు, కార్యదర్శి బొలిశెట్టి నవీన్, మండల రామిడి రాంరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కారం ముత్తయ్య, ఏనికా ప్రసాద్, బొగ్గం రజిత, కొమురం జంపేశ్వరీ, మహిళ మండల, పట్టణ అధ్యక్షులు పాకల రమాదేవి, తుంగల చంద్రకళ, రమా, తాతా మాధవి, రామకోటి, రాహుల్ గౌడ్, సకిని బాబురావు, జావీద్‌పాషా, బాబ్ జానీ, జి.రమేష్, షబానా, గౌసియా బేగం పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, యువజన నాయకులు మహిళ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో...**

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్ధి గెలుపు పట్ల మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కార్యాలయం వద్ద సంబురాలు నిర్వహించారు. ఆనందంతో పటాసులు కాల్చుతూ మిఠాయిలు పంచుకున్నారు. తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ పాలనకు అండగా నిలబడటం అభినందనీయమని ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, బానోతు కృష్ణ, వర్మ, నాగెల్లి వెంకటేశ్వర్లు, శ్రీను, రామారావు, శంకర్, గాలీబ్ పాషా, హన్మంతరావు, రమేష్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# అంతా మా ఇష్టం... ఎంతైనా ఆక్రమిస్తాం

**-నిబంధనలకు విరుద్ధంగా రోడ్డెక్కిన షాపులు**
**-పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**
**-ప్రమాదాలకు నిలయంగా మారిన జగన్నాధపురం ప్రధాన రహదారి**





**ములకలపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త :** ఆక్రమణలకు కాదేదీ అనర్హం...ఎవరేం చేసారు... అంతా మా ఇష్టం...మమ్ములను అడిగేదెవరు అన్న చందంగా ప్రధాన రహదారిని కొందరు వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఆక్రమిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని జగన్నాధపురం ప్రధాన రహదారిని ఆక్రమించి వ్యాపారులు తమ వ్యాపార సముదాయాలను నిర్మించుకోవడంతో ప్రధాన రహదారి ఆక్రమణకు గురై వచ్చిపోయే వారికి ఇబ్బందిగా మారుతోంది. జగన్నాధపురం ప్రధాన రహదారి ఆక్రమణలకు గురికావడంతో డబుల్ రోడ్డుగా ఉన్నది కాస్తా సింగిల్ రోడ్డుగా మారింది. రోడ్డుపై వాహనాలు వస్తే పాద చారులు సైతం నడవడానికి వీలు లేకుండా ర్యాం పులు, పక్కా నిర్మాణాలు నిర్మించడంతో ప్రమా దాలు జరిగిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నా యి. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహ రిస్తూ ఈ విషయమై మాకు సంబంధంలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలు వురు ఆరోపిస్తున్నారు. ప్రధాన సెంటర్‌లో వా హనచోదకుల సమాచార నిమిత్తం ఏర్పాటు చేసి న కిలోమీటర్ల రాళ్ళు కూడా ఆక్రమించారంటే ఏ విధంగా రోడ్డును ఆక్రమించారో అర్ధమవుతోంది.

### నోటీసులతో సరి...సరి...

గతంలో గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేయగా పంచాయతీ అధికారులు నోటీసులు సైతం జారీచేశారు. వ్యాపారుల ప్రలోభాలతో సంబంధిత అధికారులు ఆక్రమణలు తొలగింపు చర్యలను విరమించుకున్నారని పలువురు ఆరోపి స్తున్నారు. వ్యాపారుల మామూళ్ల మత్తులో ప్రజ ల అసౌకర్యాలు అధికారులకు కనిపించడం లేదం టూ పలువురు చర్చించుకుం టున్నారు.

### కన్నెత్తి కూడా చూడని ఆర్‌అండ్‌బీ అధికారులు...

ప్రధాన రహదారి సైడ్ బర్మ్‌ల వరకు రోడ్డును జేసీబీల సహాయంతో ధ్వంసం చేసి పక్కా నిర్మాణాలు ఏర్పాటు చేసినా, రోడ్డుపైకి ర్యాంపులు నిర్మించి రోడ్డును ఆక్రమించుకున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. గ్రామంలో గత నెలలో మంచినీటి సమ స్య పరిష్కారానికి పైప్‌లైన్ ఏర్పాటు సందర్భంలో సైడ్ మొత్తం ఆక్రమణకు గురికావడంతో రోడ్డును తవ్వి పైపులైను వేయాల్సి న పరిస్థితి వచ్చిందంటే సమస్య ఎంతలా ఉందో అర్ధమవుతోంది. ఆక్రమణలపై అధికారులకు సమాచారం అందించినా స్పందించడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆర్‌అండ్‌బీ డీఈ ఏమంటున్నారంటే....

ఈ విషయమై ఆర్‌అండ్‌బీ డీఈ శ్రీనివాసరావును 'ప్రభాతవార్త' వివరణ కోరగా రోడ్డు నుంచి 50 అడుగుల దూరం తప్పనిసరిగా ఉండాలని, రోడ్డును ఆక్రమించి దుకాణాలు నిర్మిస్తే రెవెన్యూ అధికారుల సహకారంతో ప్రణాళికలను రూపొందించి ఆక్రమణలను తొలగిస్తామని వివరణ ఇచ్చారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు. అదేవిధంగా దేవస్థాన ఆవరణలో చిత్రకూటమండపంలో శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు.



# రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే.శరత్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అదేవిధంగా కోలాపూర్‌లోని సిద్ధగిరి పీఠం సద్గురు శ్రీస్వామి చైతన్య ఆనంద మహారాజ్ స్వామిజీ దర్శించుకున్నారు. ముందుగా దేవస్థాన అర్చకులు విరివిగా ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షనగావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వీరికి భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఘనంగా శాలువాతో సత్కరించి, శ్రీస్వామి వారి మెమోంటోను బహూకరించారు. అనంతరం అర్చకులు శ్రీస్వామి వారి తీర్థప్రసాద వితరణ గావించారు.





# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజాకి పౌర సన్మానం

**భద్రాచలం ప్రభాతవార్త:**



భద్రాచలం వాస్తవ్యులు భద్రాచలంలో తన విద్యాభ్యాసం కొనసాగించి లా పూర్తి చేసి హైదరాబాదులో హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తూ ఇటీవల కాలంలో హైకోర్టు జస్టిస్‌గా నియమితులైన జస్టిస్ కె.శరత్‌కి భద్రాద్రి చిన్ననాటి స్నేహితులు పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసారు. పౌర సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం శాసనసభ్యులు వీరయ్య పట్టణ పుర ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు లైన్స్ క్లబ్, రోటరీ క్లబ్, లారీ ఓనర్స్, చాంబర్ ఆఫ్ కామర్స్, పట్టణంలోని వివిధ న్యాయ వాదులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కెమిస్ట్ అండ్ డ్రగ్ ఈస్ట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, క్రాంతి విద్యాలయం యాజమాన్యం, సిబ్బంది, భద్రాచలం శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయం వారు, అయ్యప్ప స్వాములు పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ.. శరత్ హైకోర్టు న్యాయమూర్తి కావటం భద్రాచలం ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని, ఇది మనమందరం సంతోషదగ్గ విషయం అని కొనియాడారు. జస్టిస్ శరత్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వ్యాఖ్యాతగా వై.సూర్యనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొడాలి శ్రీనివాసన్, రావి నాగార్జున, ఈడుపుగంటి శ్రీధర్, కోనేరు రాము, బండారు శరత్ బాబు, ఆర్.రవీంద్రనాధ్, దాట్ల శ్రీనివాసరాజు, జి.గోపి, ఎం.రవిచంద్ర, పోకల కృష్ణమోహన్, బెల్లకొండ రామారావు, కొడాలి చంటి, రాంబాబు, వట్టికొండ రాము తదితరులు పాల్గొన్నారు.



# 110 కుటుంబాలకు నిత్యవసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీరయ్య

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:** భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా శిల్పినగర్ కాలనీకి చెందిన 110 కుటుంబాలకు నిత్యవసర సరుకుల అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. కరోనా, వరదల వల్ల వ్యాపారాలు నష్టపోయి, రోజువారీ కూలీ పనులు కూడా లేక ఈ కాలనీలోని ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని వీరిని ఆదుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుగడం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, ఇందుల బుచ్చిబాబు, సరేళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఒంపోలు దేవకి, తుమ్మల రాణి, పుట్ట జానకీరాణి, శిల్ప నగర్ కాలనీ వాసులు పిల్ల రాజుస్వామి, భాగ్యలక్ష్మి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పతనం మొదలైంది

**మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనం**
**మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం పట్ల ప్రభుత్వ విప్ రేగా హర్షం**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్6ః** బీజేపీ పతనం మొదలైందని ఇందుకు మునుగోడు ఉప ఎన్నికే నిదర్శనమని గుజరాతీ గులాంలకు తెలంగాణ ఆత్మగౌరవానికి జరిగిన పోరాటంలో తెలంగాణ ఘన విజయం సాధించిందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం "ప్రభాతవార్త"తో ప్రత్యేకంగా మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్శి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని రుజువైందన్నారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తుంటే గుజరాత్ గులాంలు వాటికి అడ్డుకట్ట వేయాలని ఎన్నో కుట్రలు పన్ని విఫలం అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పని ఖతం అయిందన్నారు. ఉప ఎన్నికల్లో మునుగోడు ప్రజలు సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదిస్తూ బీఆర్ఎస్ పార్టీని స్వాగతిస్తున్నాని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీని ప్రభుత్వ ఏర్పాటు చేస్తుం దన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు స్థానం లేదని, తెలంగాణలో ఉన్నది టీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మరో సారి స్పష్టమైందన్నారు. ఈ విజయం ద్వారా ప్రజలకు సీఎం కేసీఆర్ విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. గత కొంత కాలంగా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు ప్రజలే ఓట్ల రూపంలో సమాధానం చెప్పారన్నారు. ఎవరూ ఎన్ని కుట్రలు పన్నిన ఎప్పటికీ ధర్మమే గెలుస్తుందని మునుగోడు ప్రజలు నిరూపించారని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ విజయం పట్ల సంబురాలు

**చర్ల, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా చర్ల మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో ఘనంగా టపాసులు కాలుస్తూ జై తెలంగాణ నినాదాలతో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. చర్ల పిఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, మండల ఉపాధ్యక్షులు ఐనవోలు పవన్‌కుమార్, మడియం శోభారాణి, చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మండల సహాయ కార్యదర్శి అలం ఈశ్వర్, సీనియర్ నాయకులు కొప్పినీడి బాబురావు, సూర్యనారాయణ, రామరాజు, చిన్న గొర్ల రాజబాబు, రైతు బంధు సమితి చర్ల మండల కన్వీనర్ కోసరాజు రాజబాబు, రైతుబంధు సమితి చర్ల క్లస్టర్ కో.ఆర్డినేటర్ తోటమపల్లి మాధవరావు, మండల అధికారి ప్రతినిధి ఇరసవడ్ల రాము, వార్డు మెంబర్లు పూజారి కొండబాబు, నీలం రమణయ్య, బీసీ సెల్ నాయకులు గోరెంట్ల వెంకన్న, మహిళా విభాగం అద్యక్షురాలు పోలూరి సుజాత, బీసీ సెల్ అద్యక్షులు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అద్యక్షులు తోటమళ్ళ వరప్రసాద్, ఎస్టీ సెల్ అద్యక్షులు కాపుల నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ దుబ్బ సత్యం, పందిలపల్లి రాధాకృష్ణ, యూత్ అద్యక్షులు కాకి అనిల్, యూత్ నాయకులు హనుమంతరావు, గ్రామకమిటీ అధ్యక్షులు దుబ్బ సమ్మయ్య, సిద్ధిరాజు, సోషల్‌మీడియా ఇంచార్జ్ పంజా రాజు, మహేష్, నరసింహామూర్తి, ప్రభాకర్, రమేష్, ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజల చెంతకే హోం ఫుడ్స్ వినియోగం

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**స్తంభాద్రి, నవంబర్ 6 ప్రభాతవార్త:** వినియోగదారుల అభిమానాన్ని చొరగొంటూ ప్రజల వద్దకే హోంఫుడ్స్ వినియోగంలోకి తీసుకురావాలని, తద్వారా సరసమైన ధరలకే అందుబాటులో ఉంచాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. నగరంలోని పర్ణశాల పక్కన నూతనంగా స్థాపించిన మహాదేవ్ హోంపుడ్స్, బ్రేకరీ దుకాణాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, రుచి, శుచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్ది నాగయ్య, పుష్పలత ఆశీస్సులతో రాంలీల మార్బుల్ మహాదేవ్ హోంపుడ్స్ బ్రేకరీను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ చావా మాధవి నారాయణరావు, నిర్వాహకులు పెద్ది చిరంజీవి, మంజు భార్గవి, లోచంద్, హర్షిణి ప్రియ, సాయి, పెద్ది నాగయ్య, పెద్ది చంద్రశేఖర్, పెద్ది స్టాలిన్, లింగనబోయిన లక్ష్మణ్, విజయలక్ష్మి దంపతులు, టేకుమట్ల వీరాగౌడ్, నందిగామ శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు తెరాస విజయంపై పొంగులేటి హర్షం

**ప్రభాతవార్త నవంబర్ 6, ఖమ్మం:**



మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయంపై టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పార్టీలు ఎన్నికుయుక్తులు పన్నినా ఓటర్లు అభివృద్ధికే పట్టంకట్టారని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాబోయే ఎన్నికల్లోనూ కారు జోరు కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెరాస పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తరుపున పొంగులేటి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ఆకాంక్షలకు అద్దం పట్టిన మునుగోడు ఉప ఎన్నిక

**-ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**




**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:** మునుగోడు ఉప ఎన్నిక ప్రజా ఆకాంక్షలకు అద్దపట్టే కేసీఆర్ వినూత్న ప్లామెంటరీ రాజకీయ ప్రక్రియగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. ఈ ఎన్నిక నూతన ప్రజాస్వామిక విప్లవ పంథాగా చరిత్రలో నిలిచిందని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయడంకా నేపథ్యంలో ఎపీ రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. డబ్బు, మద్యంతో.. అధికార అహంతో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీసుకువచ్చిన ఉప ఎన్నికల్లో ప్రజలు ఆయనకు చెంప చెల్లుమనిపించారని అన్నారు. భవిష్యత్‌లో రాబోయే ఎన్నికల్లో అయినా ఫలితం ఇలాగే ఉంటుందని చెప్పారు. సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశంలో యువనేత కేటీఆర్ పర్యవేక్షణలో మునుగోడు ఉప ఎన్నికల్లో నెల రోజుల పాటు శ్రమించిన ప్రతి టీఆర్ఎస్ కార్యకర్తను రవిచంద్ర అభినందించారు. టీఆర్ఎస్‌పై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన మునుగోడు ప్రజలకు వద్దిరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య కార్తీకమాస వన సమారాధన

**పాల్వంచ, నవంబర్ 6 - ప్రభాతవార్త:**



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం నిర్వహించారు. చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్‌ల పోటీలు జరిగాయి. మహిళలకు, పురుషులకు, చిన్నారులకు, పెద్దలకు గేమ్స్, వనభోజనాలు అన్ని కూడా చాలా కన్నుల పండువగా జరిగాయి. సుమారు 2 వేల మందికి పైగా మహిళలు, పురుషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ డీఎం శేగు త్రినాథ్, తహసీల్దార్ రంగా ప్రసాద్, బూర్గంపాడు తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, కొత్తగూడెం తహసీల్దార్ రామకృష్ణ, వాసవీ ఆర్య వైశ వనమహోత్సవ చైర్మన్ చలువాది ప్రసాద్, కమిటీ అధ్యక్షుడు దారా నరసింహారావు, సంకా రవి, బచ్చు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# కుల, మతాలకు అతీతంగా సహపంక్తి వన భోజనాలు




**కార్పొరేషన్, నవంబర్ 6 ప్రభాతవార్త:** శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో 200 మంది జంటలు పాల్గొన్నారు. కుల, మతాలకు అతీతంగా శ్రీనివాసనగర్‌లోని ఎస్ఎన్ మూర్తి తోటలో సుమారు 4 వేల మంది సహపంక్తి వన భోజనాలు చేయడం జరిగింది. అనంతరం కూపన్లతో లక్కీ డ్రా నిర్వహించి 25చీరెలు, 6 వెండి పెన్నులు, 11 వెండి హనుమాన్ డాలర్లు అందజేశారు. మహిళలకు గ్రూప్ గేమ్స్, పిల్లలకు గేమ్స్, డ్యాన్స్ పోగ్రాం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీదాసాంజనేయస్వామి దేవాలయం అధ్యక్షుడు ప్రతాపనేని నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి తాటికొండ నాగేశ్వరరావు, కొనతం కోటి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, గన్నారపు నాగేశ్వరరావు, ముత్యపు శ్రీను, దారం విజయ్‌కుమార్, కొప్పు శ్రీనివాసరావు, రంగా విశ్వేశ్వరరావు, ప్రతాపని శైలజ, సత్యవాని శ్రీదేవి, వాసవి పాల్గొన్నారు. ఆచార్యులు శ్రీనల్లాన్ చక్రవర్తుల జనార్ధనా చార్యుల ఆధ్వర్యంలో వ్రతములు శాస్త్రోక్తంగా జరిపించారు.



## ఆహ్లాదకర వాతావరణంలో కార్తీక వన సందడి

**-ప్రకృతి ఒడిలో సేదతీరి సహపంక్తి భోజనాలు**

**-వన సమారాధన సభలో మంత్రి పువ్వాడ**



**స్తంభాద్రి, నవంబర్ 6 ప్రభాతవార్త:** పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆహ్లాదకర వాతావరణంలో జై మార్కండేయ.. జై పద్మశాలీ పిలుపుతో ఆదివారం కార్తీకవన సందడి చేశారు. నగర సమీపంలోని చెరుకూరి రామకోటి గార్డెన్‌లో ఖమ్మం జిల్లా పద్మశాలీ వన సమారాధన మహోత్సవానికి భారీ ఎత్తున కుటుంబ సమేతంగా ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, యువజన, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పూర్వీకులు ఆనావాయితీగా నిర్వహిస్తున్న కార్తీకమాసంలో మార్కండేయకు పూజలు నిర్వహించి సాంప్రదాయాన్ని కొనసాగించారు. మహా శివునికి ప్రత్యేక పూజలు జరిపి యాంత్రీక జీవన విధానంలో తాత్కాలిక స్వల్ప విరామాన్ని ప్రకటిస్తూ బంధుమిత్రులతో ఉల్లాసంగా ఆట పాటలతో పద్మశాలీల ఐక్యతను చాటుకున్నారు. వన సమారాధనకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ పద్మశాలీల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సహపంక్తి భోజనాలు చేసి ఆనందోత్సవాల మధ్య వారితో కొద్దిసేపు గడిపారు. చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని కోరుతూ ప్రధాని నరేంద్రమోడీకి వన భోజనాలకు విచ్చేసిన ప్రతి ఒక్కరూ కార్డు వ్రాయాలని సభలో మంత్రి వాటిని అందజేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వన సమారాధన అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కార్తీకమాస దీపోత్సవంలో ప్రకృతి ఒడిలో సేదతీరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ కమర్తపు మురళి సరిత దంపతులు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, లక్ష్మిరాజ్యం దంపతులు, కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాసబాబు, ఖమ్మం నియోజవర్గ అధ్యక్షులు పెండెం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి సత్యనారాయణ, జిల్లా ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పారుపల్లి సత్యనారాయణ, యువజన విభాగం అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, కార్యదర్శి చందా వీరభద్రం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దుస్సా సత్యనారాయణ, కార్యదర్శి పిల్లలమర్రి కొండలరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు గడ్డం సునీత, కార్యదర్శి ఇంజమూరి సుధారాణి పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమాల్లో కరీంనగర్ చైతన్య కళాభారతి వారిచే దొంగలు సాంఘిక నాటిక, వరకట్న నిర్మూలనపై ఏకపాత్రాభినయం సభికులను ఆకట్టుకుంది.






## సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమానికి సహకారం అందజేస్తా

**మణుగూరు ఏరియా**

**జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్6:*

సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లవేళల తన సహకారం ఉంటుందని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మణుగూరు ఏరియా సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం లైజన్ ఆఫీసర్‌గా ఇస్లావత్ సతీష్‌కు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో సింగరేణి సంస్థ అభివృద్ధి సాధిస్తే సంస్థలో పని చేస్తున్న అన్ని వర్గాల ఉద్యోగులు సంతోషంగా ఉంటారన్నారు. సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకతతోపాటు ప్రమాదరహిత సింగరేణి



కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏరియా ఎస్టీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నూతనంగా లైజన్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన సతీష్‌కు ఏరియా గిరిజన ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటేశ్వర్లు, మాలోత్ రాముడు, బి.నాగేశ్వర్‌రావు, హత్తిరామ్, బానోత్ కృష్ణ, వెంకటరామ్, శంకర్, ధశరత్, జగన్, వట్టం కృష్ణ, నర్సింహారావు, హరిలాల్, దల్‌సింగ్, శ్రీహరి పాల్గొన్నారు.

## నాగరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

*అశ్వాపురం,నవంబర్06,ప్రభాతవార్త.*



అశ్వాపురం మేజర్ గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ పూనెం కోటయ్య కుమారుడు నాగరాజు(27)అకాల మరణం కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి అన్నారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నాగరాజు శనివారం సాయంత్రం మృతిచెందాడు.ఆదివారం పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సంతాపం వ్యక్తంచేసినవారిలో పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య, బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ,బచ్చ వెంకటరమణ, పిట్ట కృష్ణారెడ్డి,కాకా రాములు,ఎస్‌కే మోషెన్,కాళిదాసు,కుంజా శ్రీను వున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబురాలు

*అశ్వాపురం,నవంబర్06,ప్రభాతవార్త.*



మునుగోడు ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ది కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధిచడంపట్ల ఆదివారం సాయంత్రం బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు.పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంచిపెట్టి,బాణాసంచా కాల్చారు.ఆనందంతో నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ మాట్లాడుతూ మునుగోడు ప్రజలు అభివృద్ధిక,ఆత్మగౌరవానికి పట్టం కట్టారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,నెల్లిపాకబంజర సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ,చింతిర్యాలకాలనీ ఉపసర్పంచ్ వెన్నా అశోక్‌కుమార్, కందుల కృష్ణార్జునరావు,మేడవరపు సుధీర్,గద్దల రామకృష్ణ, లంకెల రమేష్,తోకల లత,చిలకా వెంకటరామయ్య,బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## కరకగూడెంలో బిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*

మనుగోడులో బిఆర్ఎస్ పార్టీ గెలుపును పరస్కరించుకొని ఆదివారం కరకగూడెం మండలంలో బిఆర్ఎస్‌పార్టీ మండల అద్యక్షులు రావుల సోమయ్య ఆద్వర్యంలో పార్టీనాయకులు కరకగూడెం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి.బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా రావుల సోమయ్య మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి కూసుగుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన ప్రత్యర్థులపై ఘన విజయం సాదించడం సంతోషకరమైన పరినామమని తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అద్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ నాయకులు.కార్యకర్తలు.అభిమానలు పాల్గొన్నారు.



## యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్6:*




మణుగూరు మండల యూటీఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా షేక్ మీరాహుస్సేన్, ప్రధాన కార్యదర్శులుగా కారం సీతారామయ్యలను ఆ యూటీఎఫ్ సభ్యులు ఎన్నుకున్నట్లు ఆదివారం తెలిపారు. జిల్లా పరిశీలకులు ఎస్ వెంకటేశ్వర్లు, ఎన్నికల అధికారి బి.రాము సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. నూతన ఉపాధ్య క్షులుగా టి.వెంకటన్న విజయలక్ష్మీ, కోశాధికారిగా ఎం.ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శులుగా నిట్టా రాంబాబు, కృష్ణకుమార్, రాజ్ కుమార్, స్వరూపారాణి, శ్రీనివాసులను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ, పినపాక మండల ప్రధాన కార్యదర్శి ఎం.బాస్కర్‌రావు, కాంతారావు, రత్నప్రసాద్, స్వామి పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా విధించిన 144 సెక్షన్ వెంటనే ఎత్తివేయాలి

**ఆదివాసీ సేనా మండల కన్వీనర్ సోడె రవికుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్6:*

ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా బుడ్డగూడెం గ్రామ పరిధిలో విధించిన 144 సెక్షన్ వెంటనే ఎత్తివేయాలని మణుగూరు మండల ఆదివాసీ సేనా కన్వీనర్ సోడె రవికుమార్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో జరిగిన ఆదివాసీ సేనా మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు అటవీ హక్కు చట్టం ప్రకారం పోడు పట్టాల పంపిణీ కొరకు సర్వేలు జరుపుతుండగా అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు 144 సెక్షన్ వెంటనే ఎత్తివేసి, అటవీ హక్కు చట్టం ప్రకారం బుడ్డగూడెం గ్రామంలో వెంటనే కార్యచరణ చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ సేనా నాయకులు పూనెం నాగరాజు, గనెబోయిన ముత్తయ్య, పూనం రమేష్, కళ్యాణ్, సునిల్, మదరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యులు ఐక్యత చాటుకోవాలి

**ఆర్యవైశ్య కార్తీక వన భోజనాల్లో రాష్ట్ర,**

**జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్6:*



మండలంలోని సమ్మక్క సారక్క ఆలయం వద్ద ఆదివారం వాసవీ ఆర్యవైశ్య కార్తీక వన భోజన మహోత్సవ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వాసవీయులందరూ ఉల్లాసంగా.. ఉత్సాహంగా... గడిపారు. వనభోజన మహోత్సవ కార్యక్రమంలో 600 మంది ఆర్యవైశ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఫ్యాన్సీ డ్రస్ పోటీలతోపాటు మహిళలు, పురుషులు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సీహెచ్ శ్రీనివాస్, పినపాక నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవానీ శంకర్‌లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వాసవీ క్లబ్, వనిత వైభవ క్లబ్, మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. కత్తి రాము, బండారు నర్సింహారావు, సీహెచ్ రమేష్‌బాబు, సీహెచ్ శేషుకుమార్, దింటకుర్తి బ్రహ్మయ్య, గొల్లపూడి బ్రహ్మజీ, సంకా శ్రీనివాసరావు, దోసపాటి లక్ష్మీ, రోజా, నాగేశ్వరరావు, ఉమా, ఆయా మండలాల అధ్యక్ష, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన రాధిక స్కూల్ యాజమాన్యం

**-విద్యార్థికి ఉచిత విద్యతో పాటు ఆర్థిక వితరణ**

*పినపాక ప్రభాతవార్త:*

కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోయి అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి మండల పరిధిలోని ప్రముఖ ప్రవేటు పాఠశాల అయిన రాధిక స్కూల్ యాజమాన్యం ఆర్థిక సాయం అందజేయడమే కాకుండా బాధిత విద్యార్థికి ఇంటర్ వరకు ఉచితంగా విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. మండల పరిధిలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన పోతురాజుల దశరథం కొద్దిరోజుల క్రితం మణుగూరు మండల ం విజయనగరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కుటుంబానికి అండగా ఉండే పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయం తెలుసుకొని బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ఉదేశ్యంతో రాధిక కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి, శ్రీవిద్య కాలేజి డైరెక్టర్ పగడాల సతీష్ రెడ్డి, ప్రిన్సిపల్ నిరోషారెడ్డి శ్రీవిద్య జూనియర్ కాలేజి విద్యార్థులు సహకారంతో మృతుని కుటుంబానికి రూ.32వేలు నగదును ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు కుమారుడు విద్యార్థి పోతురాజుల వినోద్‌కు రెండు సంవత్సరాల పాటు ఇంటర్ విద్యను ఉచితంగా అందిస్తామని కళాశాల యాజమాన్యం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల యాజమాన్యం, అధ్యాపకబృందం, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు మూలమలుపులు..!

**- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు- రహదారికి అడ్డుగా అల్లుకు పోయిన పిచ్చి మొక్కలు**



ఇల్లెందు, ప్రభాతవార్త : రహదారులపై మూలమలుపులు ప్రమాదాలకు సూచికలు. అని తెలిసినా మూలమలుపుల్లో ప్రమాద హెచ్చరికలు పెట్టడం, రహదారికి అడ్డుగా అల్లుకు పోయిన పిచ్చి చెట్లను తొలగించడం లాంటివి సంబంధిత అధికారులు చేయక పోవడం విడ్డూరంగా ఉంది. నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలోని టేకులపల్లి-బోడు ప్రధాన రహదారిలో అనేక మూలమలుపు ఉన్నాయి. ఈ మూలమలుపుల్లో అనేక మార్లు అనేక ప్రమాదాలు జరిగి పలువురు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. అయినా అటు ఆర్అండ్బి అధికారులకు గానీ, ఇటు సింగరేణి సివిల్ అధికారులకు గానీ పట్టింపు లేకుండా పోయింది. ముఖ్యంగా టేకులపల్లి నుంచి బోడు వెళ్లే మార్గంలోని మంగలితండా స్టేజీ సమీపంలో ఉన్న మూలమలుపు పెద్ద ప్రమాదం పొంచి వుంది. రహదారికి రెండువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి రహదారికి అల్లుకు పోయాయి. వచ్చీపోయే వాహనాలు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ ప్రాంతంలోనే అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇదే కాకుండా కుంటల్ల, పెద్దమ్మగుడి ప్రాంతంలోని మూలమలుపుల్లో కూడా అదే పరిస్థితి. ఇక పెట్రాంచెలక స్టేజీ నుంచి ఎర్రాయిగూడెం స్టేజీ వరకు ఉన్న సింగిల్ రోడ్డుకు రెండువైపులా ఇదే పరిస్థితి ఉంది. రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఎందుకు పట్టింపు లేకుండా పోయిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. పెద్ద ప్రమాదాలు జరగక ముందే జాగ్రత్తలు తీసుకుంటే సరి అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

# కామేపల్లిలో తెరాస విజయోత్సవ సంబురాలు



కామేపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త: అత్యంత ప్రతిష్టాత్మకంగా మునుగోడులో జరిగిన ఉప ఎన్నికలలో తెరాస పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడంతో కామేపల్లి మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి ఆ పార్టీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ రాజు, సర్పంచ్ అజ్మీరా రాందాస్‌నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబుస్వామి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుగిళ్ల రవిస్వామి, మండల నాయకులు ముత్తిబోయిన రామ్మూర్తి, భూక్యా హేమ్లా, అజ్మీరా బన్సీ, ఏనూటి రామనర్సయ్య, ముపాళ్ళ రాము, షేక్ పాషా, ఎన్నమల రామకృష్ణ, బొందల వీరభద్రం, దాసరి వీరభద్రం, దాసరి సైదులు, భాస్కర్, సిపిఎం నాయకులు భాగం రామారావు, సిపిఐ నాయకులు కన్నమాల వెంకన్న, గండమాల రమేష్, అజ్మీరా కుమార్‌స్వామి, జెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తెరాస మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు ఆధ్వర్యంలో పండితాపురంలో గులాబి శ్రేణులు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. మోటార్ సైకిల్ కూడా నిర్వహించారు.

# పాఖాలయేటి హైలెవల్ రహదారి వంతెన నిర్మాణం చేపట్టాలి



గార్ల, నవంబర్6 ప్రభాతవార్త: తక్షణమే పాఖాలయేటిపై హైలెవల్ రహదారి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని మండల అఖిలపక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జినిర్మాణం చేపడుతామని ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెలవేర్చాలని డిమాండ్ చేస్తు ఆదివారం మండల అఖిలపక్షం ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తు పాఖాలయేటి చెక్‌డ్యాం వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. మండల అఖిలపక్షం నాయకులు మాట్లాడుతు మద్దివంచ, రాంపురం గ్రామపంచాయితీ పరిధికి చెందిన గ్రామాల ప్రజలు సరియైన రహదారి మార్గం లేక యేండ్ల తరబడి అవస్థలు పడుతున్నారన్నారు. వంతెన నిర్మాణాకి ప్రభుత్వం సుముఖుంగా ఉందని నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెరాస ప్రజాప్రతినిధులు, మండల నాయకులు గొప్పలు చెప్పుకుంటు టపాసులు కాల్సి సంబురాలు చేశారని, ప్రజలను మభ్యపెట్టడానికి ఉత్తిత్తి సర్వేలు చేపట్టారని, నెలలు గడుస్తున్నా నిర్మాణం పనులు ప్రారంభమెన్నడని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో అవసరం లేనిచోట్ల వందలకోట్లు ఖర్చులు పెడుతున్నారని, వరదప్రవాహంలో ప్రతియేటా ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ప్రభుత్వానికి చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బయ్యారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ మంత్రివర్యులు నిర్మాణంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుక తీరాలని డిమాండ్ చేశారు. యేండ్ల తరబడి సమీప ప్రాంతాల ప్రజలు అరిగోసలు పడుతున్నారని, వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రతియేటా నిరసనలు, దీక్షలు, జిల్లాకేంద్రానికి పాదయాత్రలు చేపట్టి ప్రజలగోసను ప్రభుత్వానికి కళ్ళకుకట్టినట్లు చూపించిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విచారం వ్యక్తం చేశారు. అభివృద్దిలో రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందని గొప్పలు చెప్పుకోవడం ప్రజలు అరిగోసలు పడుతున్నా పట్టించుకోక పోవడం ఇదేనా అభివృద్ధి ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకవచ్చి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించేలా కృషి చేయాలన్నారు. రెండు పంచాయితీల ప్రజలు భారిసంఖ్యలో కదిలివచ్చి ఎండను సైతం లెక్కచేయక నిరసన వ్యక్తం చేయడంతో సత్యనారాయణపురం వెళ్ళే రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో కొంతవరకు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. పోరాటాలు మరింత ఉదృతం చేయకమునిపే ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణం చేపట్టి ప్రజల గోసలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, సక్రు, జడ సత్యనారాయణ, ధనియాకుల రామారావు, ఎంపిటిసిలు మాళోత్ వెంకట్‌లాల్, గుండెబోయిన నాగమణి, రాంపురం, మద్దివంచ సర్పంచులు గుగులోత్ తారాబాయి, కుషినిబాబురావు, తాళ్ళపల్లికృష్ణ, గుగులోత్ శ్రీనివాస్, ఈశ్వరలింగం, ఉమామహేశ్వరావు, జంపాల వెంకన్న, గిన్నారపు మురళి తారకంరామారావు, రావూక విమల్‌కుమార్‌జైన్, జస్వంత్ ప్రసాద్, గుండావెంకటరెడ్డి పాల్గొన్నారు.




## కార్మిక వర్గం ఏకం కావాలి



టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త : కార్మిక వర్గంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఏకం కావాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా కార్యదర్శి డి.ప్రసాద్ పిలుపునిచ్చారు. టేకులపల్లిలో జిల్లా అధ్యక్షుడు ఆర్.మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇఫ్టూ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను నంరేంద్ర మోదీ తన మిత్రులకు తాకట్టు పెడుతునాన్రి, దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టుతున్నారని విమర్శించారు. కార్మిక హక్కులను సౌకర్యాలను కలంపోటుతో నిర్వీర్యం చేశాడని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధాలను కార్మిక వర్గం అర్థం చేసుకొని సమరశీల ఉద్యమాలను నిర్వహించాలని అన్నారు. కార్మిక ఉద్యమాలకు జాతీయ సంఘాలు వెన్నుపోటు పొడిచి కార్మిక ఉద్యమ చొరవతపై నీళ్ల చల్లుతున్నారని వారి ఆచరణ తెలియజేస్తుందన్నారు. దేశ రాష్ట్ర కార్మిక వర్గం జాతీయ సంఘాలు అనుసరిస్తున్న ప్రభుత్వ అనుకూల వైఖరిని చైతన్యవంతంతో అర్థం చేసుకొని వారి వైఖరిని నిరసించాలని కోరారు. కార్మిక వర్గం సంఘటితమై పోరాడినప్పడే సౌకర్యాలు కాపాడుకోగలుగుతామని తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, పుష్పరాజు, శాంతయ్య, ఎండి గౌస్, జరుపుల సుందర్, గురునాథం పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



ఇల్లెందు, ప్రభాతవార్త : మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇల్లెందు నియోజకవర్గంలో టీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం సంబురాలు నిర్వహించారు. ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద టపాసులు కాల్చి సంబురాలు చేశారు. టేకులపల్లి, బయ్యారం మండలాల్లో కూడా పార్టీ కార్యాలయాల వద్ద టపాసులు కాల్చి విజయోత్సవ సంబురాలు చేశారు. ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ సంబురాల్లో పాల్గొన్నారు. పలువురు నాయకులు పాల్గొని ఇది ప్రజల విజయమని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు మరిచి పోరని ఇందుకు మునుగోడులో అత్యంత మెజారిటీతో టీఆర్ఎస్ గెలుపొందటమేనని నినాదాలు చేశారు.

## సామాజిక శక్తులు ఏకం కావాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 06, ప్రభాతవార్త: దేశంలోనే వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులందరిని ఐక్యం చేయడం కోసమే దేశవ్యాప్తంగా ఉన్న అణగారిన వర్గాల చేతుల్లోకి రావడం కోసం ఎంసిపిఐ తన శక్తి మేరకు కృష్టి చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. ఈ నెల 12 నుండి 15 వరకు బీహార్ రాష్టంలోనే ముజాఫర్పూర్ పట్టణంలో జరిగే ఎంసిపిఐయు పార్టీ 5వ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో ఉద్యమాలకు నాయకత్వం వహించే విధంగా చర్చించడం జరుగుతుందన్నారు.

# ధర్మాన్నే విజయం వరించింది: మునుగోడు విజయంపై మెచ్చా

### బాణా సంచా కాల్చిన కార్యకర్తలు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :
మునుగోడు ఉప ఎన్నికల్లో ధర్మమే విజయం సాధించిందని, ధర్మాన్ని అన్ని వేళలా విజయం వరిస్తుందనడానికి గొప్ప నిదర్శనమని అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలో తాటి సుబ్బన్నగూడెం తన నివాసం వద్ద టిఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా తో గెలుపు సంబురాలు జరిపారు. అనంతరం యంయల్‌ఏ మెచ్చా మాట్లాడుతూ మతతత్వ పార్టీ బిజెపికి రాష్ట్రంలో స్థానం లేదని మునుగోడు ప్రజలు నిరూపించారన్నారు. తెలంగాణ ప్రజలపై కెసిఆర్ నమ్మకం ఎప్పుడూ వమ్ముకాలేదని, కేంద్రంలో చక్రం తిప్పడం బిజెపికే సాధ్యమని ప్రగల్భాలు పలికే నాయకులకు మునుగోడు గెలుపు చెంపచెట్టు వంటిదన్నారు. టిఆర్‌యస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న ఓ రాజగోపాలరెడ్డి..... రేపటినుండి సన్యాసం వేషం తీసుకో.... అంటూ కార్యకర్తలు



నినదించారు. కెసిఆర్ తెలంగాణ ప్రజలక రక్షణగా ఉన్నంత కాలం మరొకరికి రాజకీయ భవిష్యత్ ఉండబోదన్నారు. ఈ విజయం రేపు రాబోయే 2024 ఎన్నికలకు శుభసూచికమని, వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను దమ్ముంటే బిజెపి ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. రాజగోపాల్‌రెడ్డి అన్న విధంగానే ధర్మం గెలుస్తుందని, అది టిఆర్‌యస్ వైపు ఉన్నదన్న విషయం తెలుసుకోవాలన్నారు. పేదలకు అందించే కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతు భరోసా, దళితబంధు, వంటి సంక్షేమ పథకాలే టిఆర్‌యస్ కు గెలుపు పునాదులు వేస్తాయన్నారు. రేపో మాపో బిజెపి నాయకులు కొందరు టిఆర్‌యస్ తీర్థం తీసుకోవడంలో కూడా రాష్ట్రంలో సంచలనాలు సృష్టిస్తామన్నారు.



దాదాపుగా 12 వేల పై చిలుకు మెజారిటీతో విజయం సాధించడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో పంచాయితీ ఉపసర్పంచ్ దారా యుగంధర్ ఆధ్వర్యంలో పట్టణంలో బాణా సంచా ప్రయోగించారు. కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేశారు. యంయల్‌ఏ ఇంటివద్ద కూడా బాణా సంచా వెలిగించి సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌యస్ నాయకులు అబ్దుల్ జిన్నా, పండూరి వీరబాబు, బి.రవికు మార్, రొయ్యల కుమార్, అశ్వారావుపేట యంపిపి జల్లిపల్లి శ్రీరామ మూర్తి, సంకా ప్రసాద్, మోహన్‌రెడ్డి, నారం రాజశేఖర్, సంపూర్ణ, రవి, కలపాల శ్రీనివాస్, దుర్గారావు, భూక్యా రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనసమారాధనకు పోటెత్తిన భక్తులు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త
మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న పురాతన వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం 8వ కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించడంతో



వనమంతా జనంతో నిండుకుంది. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో నిర్వహిస్తున్న అన్నసమారాధన నేపథ్యంలో వనభోజనాలకు



భక్తులు పోటెత్తారు. అటవీ ప్రాంతంలో గల శ్రీ వనదుర్గా సహిత వన లింగేశ్వర స్వామి వారి దేవస్థాన ఆవరణలో కార్తీక మాస పర్వదినం పురష్కరించుకొని తెల్లవారుజామునుండి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వనసమారాధన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేటతో చుట్టుపక్కల గ్రామాలైన ఊట్లపల్లి, వినాయకపురం, నారాయణపురం, అనంతారం, గుర్రాలచెర్వు, అచ్యుతాపురంతో పాటు ఇతర మండలాలకు చెందిన భక్తులు, పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది. పలువురు మాలధారులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జల్లిపల్లి శ్రీరామమూర్తి, పైడి వెంకటేశ్వరావు, సోయం



ప్రసాద్, సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్, నాయకులు బండి పుల్లారావు, మోహన్‌రెడ్డి, యుస్ ప్రకాషరావు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్య వనసమారాధన

### ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు, మహిళలు

దమ్మపేట, నవంబర్ 6 ప్రభాతవార్త
దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘ వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. దమ్మపేట పట్టణ మరియు మండల సంఘం ఆధ్వర్యంలో దమ్మపేట సమీప మల్లారం రోడ్‌లోని పామాయిల్ తోటలో కార్తీక మాస పర్వదినాలు పురష్కరించుకొని వన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన సభకు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఈ



విధంగా కార్తీకమాస పర్వదినాల్లో ఒకేచోట కలుసుకోవడం మంచి విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుటుంబీకులు చిన్న, పెద్ద, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని ఉదయం నుండి సాయంత్ర వరకూ ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా పలు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విజేతల కు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుమర్తి రామభద్రం, దారా మల్లిఖార్జునరావు, పసుమర్తి వీరేశ్వరావు, దారా యుగంధర్, అత్యం శేఖర్, మహంకాళి సత్యనారాయణ, దారా శ్రీను, గంగిశెట్టి వెంకన్న, అత్తులూరి వెంకట రామారావులతో పాటు యువతీ, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దమ్మపేటలో తెరాస నాయకుల సంబురాలు

దమ్మపేట, నవంబర్ 6 ప్రభాతవార్త:
మండల కేంద్రం దమ్మపేట ప్రధాన సెంటర్‌లో ఆదివారం మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో తెరాస నాయకులు సంబురాలు చేశారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు.

ప్రభాకర్‌రెడ్డి గెలుపుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్, అబ్దుల్‌జిన్నా, వీరబాబు పలువురు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### వాసవిక్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు



దమ్మపేట, నవంబర్ 6 ప్రభాతవార్త:
మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాటర్ ట్యాంక్‌ను ఆదివారం వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ ఎర్రం సుజాత, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లిఖార్జునరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ పట్వారిగూడెం అధ్యక్షులు నాగ చక్రధర్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జగదీష్ కుమార్, డైరెక్టర్ రేగురి హనమంతరావు, సోమిశెట్టి శ్రీదర్, చీమకుర్తి దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### గుర్వాయిగూడెంలో అమరవీరుల సంస్మరణ సభ



దమ్మపేట, నవంబరన 5 ప్రభాతవార్త:
సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుర్వాయిగూడెం గ్రామంలో ఆదివారం అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ ఎన్నో చారిత్రక విప్లవోద్యమాల్లో ఎంతో మంది వీరులు అమరులైనారని ఆ అమర యోధుల పోరాటాల జ్ఞాపకాలను, త్యాగాలను చరిత్ర గుర్తు చేసుకోవడానికి ప్రజాపంథా అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తామా రాముడు, ఊకే గంగమ్మ, కీసరి వెంకటేష్, తాటి ముత్యాలరావు, శింగరాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

### తెరాస శ్రేణుల సంబురాలు



అశ్వారావుపేట టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త:
మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాస విజయకేతనం ఎగుర వేయడం పట్ల మండల కేంద్రం అశ్వారావుపేటలో తెరాస శ్రేణులు సంబురాలు చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాణసంచా పేల్చుతూ, మిఠాయిలు తినిపించుకుంటూ నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, మోహన్‌రెడ్డి, రాజశేఖర్, జ్యోత్స్నబాయి, తాడేపల్లి రవి, యుఎస్ ప్రకాష్, మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి ఆక్రమణలు పట్టవా..?

**-కూల్చిన వాటిని తిరిగి ఏర్పాటు చేసుకుంటున్న వైనం -రహదారులపైనే నెలల తరబడి నిర్మాణ వస్తువులు**

**-పట్టించుకోని పంచాయతీ, ఆర్ అండ్ బి శాఖ**

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 6*





కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో గతంలో ఆక్రమించుకున్న డ్రైనేజీ ఆక్రమణలను గత ఏడాది జనవరిలో తొలగించినా పంచాయతీగానీ, ఆర్ అండ్ బి శాఖ గానీ పర్యవేక్షణ లేకపోవడంతో మరల డ్రైనేజి పైనే ఆక్రమణల పరంపర కొనసాగుతున్న వైనమిది. ఆర్ అండ్ బి రహదారుల మార్గంపైనే పలు ఇళ్ల నిర్మాణం చేపట్టిన క్రమంలో ఇసుక, ఇటుకలు ఇతర సామాగ్రి రహదారి మార్గంపైనే నెలల తరబడి ఉండటంతో వాహన రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతుంది. ప్రతి నిత్యం వందలాది వాహనాల రాకపోకలకు వివిధ కళాశాలలకు వచ్చే విద్యార్థులు,గ్రామాల ప్రజలు కారేపల్లికి వస్తుండటంతో ప్రధాన రహదారి మార్గంపై ట్రాఫిక్ సమస్య నెలకొంది. గత కొన్నేళ్లుగా చిరువ్యాపారులతో పాటు పలువురు డ్రైనేజి దాటి రహదారి మార్గాన్ని ఆక్రమించుకుని నిర్మాణాలు కొనసాగించారు. అయితే డ్రైనేజి ఆక్రమణల తొలగింపు ప్రక్రియలో వాటిని తొలగించినా నేడు మరల డ్రైనేజీల పైనే నిర్మాణాల ప్రక్రియ కొనసాగుతుంది. స్తానిక బస్టాండ్ సెంటర్‌వద్ద పంచాయతీ సిబ్బందిలో ఒకరు మరల డ్రైనేజిపైనే డబ్బా కొట్టు ఏర్పాటుచేయడంతో మేము ఎందుకు రహదారిపైకి రాకూడదని కొందరు వ్యాపారులు డ్రైనేజి దాటి వ్యాపారాలు చేస్తున్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్‌పాఠశాల, జూనియర్ కాలేజి ముందు దుకాణాలు తొలగించటంతో నేడు విద్యార్థులకు ఇబ ్బందికరంగా లేదు. కాగా తొలగించిన వ్యాపారులై తిరిగి ఏర్పాటుచేసేం దుకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. బస్టాండ్ సెంటర్‌లో కూరగాయల దుకాణాదారులు డ్రైనేజి దాటే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఎన్నో సంవత్స రాలుగా డ్రైనేజి ఆక్రమణుల తొలగింపు ప్రక్రియ నేడు మున్నాళ్ల ముచ్చటగానే తయారైంది. సినిమా హాల్ సెంటర్ వద్ద డ్రైనేజి కాల్వలో మురికి నీరు నిల్వ ఉండటంతో దుర్గందం వస్తుంది. డ్రైనేజి పక్కన కల్వర్లు పూడిక తీయకపోవడంతో మురికినీరు నిల్వ ఉంది. ఇప్పటికైనా పంచాయతీ,ఆ ర్ అండ్ బి శాఖ అధికారులు జోక్యం చేసుకుని డ్రైనేజిలు ఆక్రమిస్తున్నవారిపై చర్యలు తీసుకోవడంతోపాటు సైడ్ డ్రెయిన్‌లో మరోసారి పూడిక తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

# కారేపల్లిలో టిఆర్ఎస్ సంబురాలు



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 6

మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికలో తెరాస అభ్యర్ధి విజయం సాధించినందుకు మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సంబురాలు నిర్వహించారు. మండల పార్ ్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న, ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ముందు బాణాసంచా కాల్చుటరతోపాటు రంగులు చల్లుకున్నారు అనంతరం డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా స్తానిక బస్టాండ్ సెంటర్ వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,లాయర్ నర్సి ంగ్ శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రబుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల గ్రామీణ



ఓటర్లలో తెరాస పార్టీని ఆశీర్వదించినట్లు చెప్పారు. మతతత్వ బిజెపికి మునుగోడు ప్రజలు తగు సమయంలో గుణపాఠం చెప్పారన్నారు సింగరేణి మండలం నుండి మునుగోడు ఎన్నికల ప్రచారానికి వెళ్లి వారు ప్రచారం నిర్వహించిన ప్రాంతాలలో బారీ మెజార్టితో తెరాసకు ఓట్లు



పడటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు రాబోయే ఎన్నికల్లో సైతం తెరాస పార్టీ మరల అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస బిసి సంఘ అద్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, ఎంపిటిస జడల వసంత, వాంకుడోతు నరేష్, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, అడపా పుల్లారావు, డేగల ఉపేందర్, జాల సాంబ, షఫి, మానికొండ నాగేశ్వరరావు, నాగేంద్రబాబు, రవి, తొడిదల గూడెం సర్పంచ్ బానోతు కుమార , బానోతు కోటి పాల్గొన్నారు.

# కెసిఆర్ అభివృద్ధికే మునుగోడు ప్రజల పట్టం: మదన్‌లాల్

*-బిజెపి బెదిరింపులకు మాయమాటలు నమ్మని మునుగోడు ప్రజలు*
*-ప్రజలు కెసిఆర్ పాలనకే పట్టం కట్టారు*
*-ఫ్లోరైడ్ నిర్మూలనకు కృషి చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్*
*- మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్*

*వైరా, ,ప్రభాతవార్త:*



ప్రతిష్టాత్మకంగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పధకాలను చూసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించారని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. ఆదివారం జరిగిన మునుగోడు ఎన్నికల ఫలితాల్లో టిఆర్ఎస్ అభ్యర్ధి ప్రభాకర్‌రెడ్డి గెలవడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు, సానుభూతిపరులకు, వామపక్ష పార్టీల నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ సమస్య లేకుండా నల్లగొండ జిల్లాను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ఎక్కడ ఎవరికి లొంగకుండా రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌కే దక్కిందంటూ మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అహంకారానికి కోమటిరెడ్డి రాజగోపాల్ అహంకారానికి కోమటిరెడ్డి రాజగోపాల్ అహంకారానికి ప్రజలు బుద్ది చెప్పారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఆటలు సాగవు అని, బెదిరింపులతో లొంగదీసుకోవాలని చూస్తే తెలంగాణ ప్రజలు ఏ విధంగా బుద్ధి చెబుతారో మునుగోడు తీర్పే నిదర్శనం అన్నారు. దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ రాణిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ నాయకులను ఈడి సిబిఐ పేరుతో బెదిరింపులతో బిజెపి చేస్తున్న దాడులకు ఎవరు భయపడరని అన్నారు.




## ప్రజా ఉద్యమాలతో అమరుల ఆశయాల సాధనకు కృషి



*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 6*

ప్రజా ఉద్యమాల్లో మమేకమై అమరులైన నాయకుల ఆశయాలను ఆచరించాలని ఎన్డీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు అన్నారు. సింగరేణి మండలం పేరుపల్లిలో అమరవీరుల వారోత్స వాలలో భాగంగా ఏర్పాటుచేసిన సబలో వారు మాట్లాడుతూ భూమికోసం, దేశ విముక్తి కోసం అసమానతలు లేని వ్యవస్త ఏర్పాటు పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన చంద్ర పుల్లారెడ్డి, టి నాగిరెడ్డి, రామనర్స య్య వంటి వారి సేవలు గుర్తుచేసారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ఎన్‌డి ఆధ్వర ్యంలో ఎన్నో పోరాటాలుచేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో కోలా లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి వై ప్రకాష్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, కోయిల శ్రీనివాసరావు, వై జానకి,బాదావత్ వీరు, గడ్డం వెంకన్న, చంద్రన్న, గురవయ్య, బైరుమళ్ల లక్ష్మయ్య, పూనెం ఎర్రయ్య, సతీష్ పాల్గొన్నారు.

## వైరాలో టిఆర్ఎస్ విజయోత్సవ ర్యాలీ

*వైరా,నవంబర్06,ప్రభాతవార్త:*



వైరాలో మునుగోడులో టిఆర్ఎస్ గెలుపొందడం పట్ల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వరనయంలో విజయోత్స వ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే రాములునాయక్‌తో పాటు సిపిఐ నాయకులు యామాల గోపాలరావు, సిపిఎం నాయకులు బొంతు రాంబాబుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. వైరాలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం బాణసంచా కాల్చారు. వైరాలోని రింగు రోడ్డు వద్ద జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన తర్వాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్టానికి ఎలాంటి సహకారాలు అందించకపోగా కెసిఆర్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక పోయిందన్నారు. అనంతరం సిపిఐ నాయకులు యర్రా బాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాదం బిజెపి పార్టీని గద్దె దింపేందుకు వామపక్ష పార్టీలు నిరంతరం పోరాడతాయని తెలిపారు. బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యదిరేక విధానాలను అవలంభిస్తూ కార్మిక హక్కులను కాళరాస్తుందని, అలాంటి వారికి బుద్ధి చెప్పేందుకు వామపక్ష పార్టీలు అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సి పాల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, వైరా మండల సిపిఐ పార్టీ సెక్రటరీ నాగేశ్వరరావు, సిపిఐ పార్టీ టౌన్ సెక్రటరీ గారపాటి అశోక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రవి, చాపల సొసైటీ అధ్యక్షులు షేక్ రహీం, కౌన్సి లర్ లక్ష్మీబాయి, పవిత్రకుమారి తదితరులు పాల్గొన్నారు.






## నిజాయితీతో కూడిన వైద్యం అందించి

# ప్రజల ఆదరాభిమానాలు పొందాలి

- గ్రామీణ వైద్యులు స్థాయికి మించి వైద్యం చేయండి..- ఆర్ఎంపిడబ్ల్యూఏ రాష్ట్ర నాయకులు సూచన

- అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తాం..- ఇండస్ యండి. రమేష్‌రెడ్డి



*పెనుబల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త*

ప్రతి గ్రామీణ వైద్యుడు తమ స్థాయికి మించి వైద్యం చేస్తే సమాజంలో ఇబ్బందులు పడటమేగాక, పేషెంట్ ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని, తద్వారా రెండు కుటుంబాలు రోడ్డునపడే అవకాశం ఉందని ఆర్ఎంపిడబ్ల్యూఏ రాష్ట్ర కన్వీనర్ రుద్రగాని ఆంజనేయులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, బొమ్మినేని కొండలరావు అన్నారు. మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో ఆదివారం ఆర్ఎంపిడబ్ల్యూ మండల కమిటి ప్రథమ వార్షికోత్సవ సమావేశం మండల అధ్యక్షుడు యం. రమేష్, సెక్రటరి షేక్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం, వైద్యశాఖలు సంయుక్తంగా కలిసి గ్రామీణ వైద్యుల క్లినిక్‌లపై దాడులు చేసి, హాస్పటల్స్ మూసివేయాలని ఆదేశాలు జారీచేసిన విషయం అందరికీ తెలిసిందేనని, ప్రతి గ్రామీణ వైద్యుడు గమనంలో ఉంచుకుని ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం అన్ని వసతులు ఉన్న ఆసుపత్రికి తరలించలని సూచించారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు నిర్వహించి, గుర్తించి ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగవకాశాలు కల్పించాలన్నారు. అనంతరం ఖమ్మం పట్టణానికి చెందిన ఇండస్ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ అల్లంపాటి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేదలకు అతి తక్కువ ఖర్చుతో హైద్రాబాద్ స్థాయిలో ఉండే నాణ్యమైన వైద్యం అందించడమే తమ హాస్పటల్ లక్ష్యం అన్నారు. పెనుబల్లి ఎంపిటిసి వంగా నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీతో కూడిన వైద్యం అందించి మండల ప్రజల ఆదరాభిమానాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు యం. కనకారావు, సలహాదారుడు బి.కనకనరావు గౌరవ అధ్యక్షులు యన్. లక్ష్మయ్య, జిల్లా నారాయణరావు, కమిటి సభ్యులు షేక్ ఖాసీం, నాగుల్‌మీరా, ముజ్జు, సురేష్, కరీం, మురహరి తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాత బిజేపికి మునుగోడు ఒక గుణపాఠం

*పెనుబల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త*

తెలంగాణలో బలపడాలని కలగన్న భారతీయ జనతా పార్టీకి తెలంగాణ సమాజం మునుగోడు ఉప ఎన్నికల ద్వారా గుణపాఠం చెప్పారని సిపిఐ పెనుబల్లి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టుల మద్దతుతో తెరాస విజయం సాధించిందని, ఈ సందర్భంగా మునుగోడు ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వేల కోట్లకు బిజేపికి అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజగోపాల్‌రెడ్డి అవినీతి సొమ్ముతో గెలవాలని ప్రయత్నం చేశారని, కానీ చైతన్యవంతులైన మునుగోడు కమ్యూనిస్టులు, కార్యకర్తలు, ఓటర్లు బిజేపి కుటిల యత్నాలను తిప్పికొట్టారని, భవిష్యత్తులో కూడా తెలంగాణలో బిజేపిని వామపక్ష పార్టీలు అడ్డుకుని తీరుతాయని హెచ్చరించారు.

## పెనుబల్లిలో టీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



*పెనుబల్లి, నవంబర్ 06, ప్రభాతవార్త*

మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడంతో ఆదివారం పెనుబల్లి మండల టీఆర్ఎస్ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, పెనుబల్లి సర్పంచ్ తావు నాయక్, టీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి వంగా నిరంజన్ గౌడ్, మండల మైనార్టి అధ్యక్షులు షేక్ గౌస్, టీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి గోదా శ్రీనివాసరావు, తేళ్ళూరి నాగేశ్వరరావు, తేజావత్ బాజి, మరకాల వెంకి, మరకాల చంటి, టీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులున్నారు.

## కల్లూరులో టీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

*కల్లూరు, నవంబర్ 06, ప్రభాతవార్త*



మునుగోడులు టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో కల్లూరు మండల పార్టీ శ్రేణులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. మునుగోడు ఉప ఎన్నికల చాలా ప్రతిష్ఠాత్మకంగా జరిగినప్పటికీ మునుగోడు ప్రజలు మాత్రం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి ఆకర్షితులై పట్టం కట్టారన్నారు. మతోన్మాద బిజేపి మోసపూరిత మాటలకు, బెదిరింపులకు ప్రజలకు భయపడకుండా తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రికి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాశ్మీర మహాదేవక్షేత్రం ఆలయానికి వెండి తొడుగు బహుకరణ



*కల్లూరు, నవంబర్ 06, ప్రభాతవార్త*

కల్లూరులోని శ్రీ కాశ్మీర మహాదేవక్షేత్రం (అప్పయ్యస్వామి) ఆలయంలో శివలింగానికి ప్రతిరూపంగా రూ. 3 లక్షలు విలువగల వెండి తొడుగును ఆదివారం ఖమ్మలోని జాబిశెట్టి ఆసుపత్రి యాజమాన్యం, అధినేత జాబిశెట్టి శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతుల కుమారులు డాక్టర్ గౌతమ్, రేణుక దంపతులు, కార్తీక్ దంపతులు ఆలయ ఈఓ, చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శివలీల కృష్ణ, ఎస్‌విడి. ప్రసాద్ దంపతులు, ఈవో ఎస్‌విడి ప్రసాద్, పెద్దబోయిన నారాయణరావు, పసుపులేటి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కట్టెకోలను సన్మానించిన మాజీ కేంద్ర మంత్రి సముద్రాల



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 6*

హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన అక్షర కౌముది సేవా సంసత తృతీయ వార్షికోత్సవంలో ఖమ్మం కు చెందిన కవి, రచయిత, జర్నలిస్టు కట్టెకోల చిననరసయ్యను అక్షర కౌముది పురస్కారాలతో ఘనంగా సత్కరించింది. ఈ సంస్థ గత ఏడాది కాలంగా అనేక కార్యక్రమాలను నిర్వహించింది. అందులో బాగంగా వాట్సాప వేదికగా రెండు తెలుగు రాష్ట్రాలలోని కవులతో నిర్వహించిన పౌర్ణమి కవితల పోటీలలో చిన నరసయ్య విజేతగా నిలిచారు. సముద్రాల వేణుగోపాలాచారితో పాటు పలువురు ప్రముఖులు ఆయన్ను అభినందించారు ఈ కార్యక్రమంలో అక్షర కౌముది అధ్యక్ష కార్యదర్శులు తులసి వెంకట రమణాచార్యులు, మూర్తి శ్రీదేవి, నిర్వాహకులు తాళ్లూరి వెంకటకృష్ణ, మల్కాజగిరి జిల్లా అదనపు కలెక్టర ఏనుగు నరసింహారెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం చిత్రవాణి డిప్యూటీ డైరక్టర్ ఐనంపూడి శ్రీలక్ష్మి, ప్రముఖ కవి కాలేశ్వరం శంకరం, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్, నేషనల బుక్ ట్రస్ట్ ఉప సంచాలకులు పత్తిపాటి మోహన్ పాల్గొన్నారు

## మునుగోడు ఫలితంతో తెరాస సంబరాలు



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 6*

తల్లాడలో తెరాస మండల అద్యక్షులు రెడ్డం వీరమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు ఉప ఎన్నిక గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తల్లాడలో బారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, తెరాస జోన్ అద్యక్షులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతిరావు, తెరాస పట్టణ అద్యక్షులు జివిఆర్, రైతు సమితి పట్టణ అద్యక్షులు గుండ్ల నాగయ్య, సొసైటీ డైరక్టర్ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

*గార్ల, నవంబర్6 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి బజారుకు చెందిన గౌడకులస్తుడు సింహాద్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గౌడసంఘం, కౌండిన్య మహఋషి, పూర్వవిద్యార్థుల సంఘాలు నిరుపేద మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శి మృతిడిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా కౌండిన్య మహఋషి సేవాసమితి 18వేలు, కల్లుగీత సంఘం 5వేలు, 10వ తరగతి 1993-94 బ్యాచ్ పూర్వవిద్యార్థులు 6,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించి రెక్కాడితేనే డొక్కాడే నిరుపేద కుటుంబానికి బరోసగా నిలిచారు. మానవత్వాన్ని ప్రదర్శించి ఆర్థిక చేయుత అందించడం పట్ల పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో కత్తిరామకృష్ణ, గాజుల గణేష్, మోత్కూరి మనోహర్, తోడేటి శ్రీనివాస్‌గౌడ్, రెడ్డిమల్ల ఉమేష్, గట్టుశంకర్‌కత్తిశివ, బూర్ల రాము, కొత్తకొండ కుమార్, తాళ్ళూరి కొండల్‌రావు, తోడేటిరాము, తదితరులున్నారు.

# బాలలకు స్నేహపూర్వక న్యాయ సేవలు అందిస్తాం

**-ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు**

*ఖమ్మం రూరల్,నవంబర్ 6 ప్రభాతవార్త:* ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా బాలలకు స్నేహపూర్వక న్యాయ సేవలు అందిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో నూతన తరహా న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మాట వినడం వారిని గౌరవించడమేనని అన్నారు.కౌమరదశలో పిల్లలను అనేక చెడు అంశాలు ఆకర్షిస్తాయని, వాటి నుండి దృష్టి మళ్లించే ప్రయత్నం చేసే తల్లిదండ్రులు వారికి శత్రువులుగా కనిపిస్తారని, కాని సమయం గడిచే కొద్ది జరిగిన నష్టం తెలుసుకుంటారని, అప్పటికి




పరిస్థితులు చేయిదాటే అవకవ: ఉంటుందని, అందుకే తల్లిదండ్రుల మాటలు విధిగా గౌరవించాలని హితవు పలికారు. వరకట్న నిషేద చట్టం, భ్రూణ హత్యల గురించి వివరించారు.ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలన్నారు.న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావిద్ పాషా మాట్లాడుతూ బాలల అభ్యున్నతికి వివిధ ప్రభుత్వ శాఖలు ఉన్నాయని, వాటిని ఒక చోట చేర్చి, వాటి పనితీరు. ఆయా శాఖల ద్వారా పొందే ప్రయోజనాలను తెలియజేయడమే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. సదస్సులో విద్య,సఖి, షీటీమ్, భరోసా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్, చైల్డ్ లైన్‌లకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేసి,వారి సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య,జిల్లా బాలల సంరక్షణ అధికారిణి టి.విష్ణు చందన, చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్,కళాశాల ప్రత్యేక అధికారిణి ఆయేషాబేగం,డిఎంఒ రాజశేఖర్, న్యాయవాది ఇమ్మడి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకుల విజయోత్సవ సంబురాలు

*నేలకొండపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:* మునుగోడు ఉపఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకరరెడ్డి గెలుపు సాధించడం పట్ల మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు భాణాసంచాకాల్చుతూ విజయోత్సవ ర్యాలీతో సంభరాలు ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాలతో కేరింతలు కొడుతూ మిటాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి



పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాస రావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, కూరాకుల నాగేశ్వరరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, స్దానిక ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, నాచేపల్లి సర్పంచ్ మందడి రాజేష్ , మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాస రావు, మరికంటి రేణుబాబు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, కుండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కుండా శ్రీనివాసరావు, గడ్డం లక్ష్మయ్య, భాను, ఆదాం, యెన్నబోయిన శ్రీను, సాయిని సత్యనారాయణ, పగిడికత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

*నేలకొండపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:* కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లిలోని రావెళ్ళ భవన్ నందు మండల సిఐటియు పదవ మహసభ సంఘం నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సిఐటియు జండాను ఆసంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తుమ్మ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన ఖమ్మంలో



జరిగే సిఐటియు మహసభలను విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. అలాగే, డిసెంబర్ 5వ తేదీన ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభల సందర్భంగా జరిగే భారీ బహిరంగసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల సిఐటియు కన్వీనర్‌గా పగిడికత్తుల నాగేశ్వరరావుతో పాటు మరొక 19మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహయ కార్యదర్శి పెరుమాళ్ళపలి మోహనరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరీ, సిఐటియు నాయకులు చెరుకు శ్రీను, చల్లగుండ్ల నాగయ్య, మైసయ్య, సైదులు, వెంకట్, లచ్చయ్య, అప్పారావు, ధనలక్ష్మి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన విజయోత్సవ సంబురాలు

*గార్ల, నవంబర్6 ప్రభాతవార్త:* మునుగోడు ఉపఎన్నికల్లో వామపక్షాలు బలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుపొందడంతో మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో వామపక్షాల పార్టీల నాయకులతో కలిసి విజయోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. ఆదివారం సాయంత్రం స్థానిక నెహ్రూసెంటర్‌లో మండల టిఆర్ఎస్ అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆద్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మునుగోడు ఉప ఎన్నికలో వామపక్షాలు బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 1000కుపైగా ఓట్ల మెజార్టితో తన ప్రత్యర్థిపై విజయం సాధించాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో అభివృద్దిలో రాష్ట్రం దేశంలోనే ముందుందనడానికి ఉప ఎన్నిక మచ్చుతునకగా చెప్పవచ్చాన్నారు. టిఆర్ఎస్ పార్టిపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని భవిష్యత్‌లో రాష్ట్రంలో తిరిగి తెరాస పార్టికే అధికారం



కట్టబెట్టుతారని, తెరాస పార్టితోనే రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించబడుత ుందన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో పార్టి ప్రధానకార్యదర్శి, మండల రైతుబంధు సమితి అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, సర్పంచ్ అజ్మీర బన్నిలాల్, ధరావత్ సక్రు, పల్లెబోయిన లింగయ్య, మాళోత్ రమేష్, షఫియుద్దిన్, గణేష్, రెడ్డిమల్ల ఉమేష్, నర్సింహరావు, శ్రీనివాస్‌రెడ్డి, కందునూరి శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులున్నారు.




## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

**-రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెల్లడి**



*నేలకొండపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:* గ్రామీణ క్రీడలను ప్రజలు ప్రోత్సహించాలని, క్రీడా పోటీల వలన క్రీడాకారులలో మానసిక ఉల్లాసం కలుగుతుందని రైతుబంధు సమన వ్యయ సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు వెల్లడించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని రెండు తెలుగు రాష్ట్రాల స్దాయిలో రాజేశ్వరపురం గ్రామం నందు ఆదివారం రెండవ రోజు జరుగుతున్న మహిళా కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. తొలుత మహిళా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా పుల్లయ్య, ఉత్తమ ఉపాధ్యాయుడు పారుపల్లి సురేష్, గ్రామస్తులు దండా నర్సింహరావు, వేరెల్లి నాగరాజు, గడ్డమీద సతీష్, యలమద్ది లెనిన్, ఎస్‌కే.సోందు, శ్రీకాంత్, దండా సతీష్, వంటికొమ్ము సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్ధుల సమ్మేళనం



*నేలకొండపల్లి, నవంబర్ 6 ప్రభాతవార్త:* 1973-75 సంవత్సరంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియెట్ చదివిన పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్దానిక శ్రీసీతారామ ఫంక్షన్‌హల్ నందు ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు అందరూ పరస్పరం కరచాలనం చేసుకుంటూ ఒకరి నొకరు ఆత్మీయంగా పలకరించకున్నారు. కళాశాలలో చదువుకున్న రోజులను వారు గుర్తు చేసుకున్నారు. వివిద రంగాలలో ఉన్న వారందరూ తమ అనుభవాలను ఒకరి నొకరు పంచుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంను తొలుత స్వాగత గీతంతో ప్రారంభించారు. ఆనాటి లెక్చరర్ పువ్వాడ కృష్ణను పూర్వ విద్యార్ధులు ఘనంగా సన్మానించారు. అంతకు ముందు చనిపోయిన తమ సహచర విద్యార్ధులకు వారు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ పూర్వ విద్యార్ధుల సమ్మేళనంకు పూర్వ విద్యార్ధి ఏటుకూరి రామారావు మోడరేటర్‌గా వ్యవహరించారు. దీనికి భాస్కరరెడ్డి, రామారావు, వెంకటేశ్వర్లు, ఉపేందర్, హరినాథ్ సహకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్ధులు పోటు ప్రసాదు, డాక్టర్ కాశీ విశ్వనాధశాస్త్రీ, హుస్సేన్, రామకృష్ణమాచారీ, ఆర్.వెంకటేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



*మహబూబాబాద్, నవంబర్ 06, ప్రభాతవార్త:* కార్మిక రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయలంలో కార్మికుల జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక ర్యాలీని జయప్రదం చేయాలని కార్మిక వర్గాలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.